# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 9 | ఆగష్టు, 2021 | పుటలు 24


## ఈ సంచికలో...




Community News
2


News Makers
3


Editorial
4


Interview
4



Open Forum
5


Support Arena
6 - 7


Fraternity Pages
8 - 15


Vivaha Vedika
16


Talent Corner
17 - 19


Karanam World
20 - 21


Our Treasures
22



Ikya Vedika News
23 - 24


## స్నేహ బంధం

*ప్రతీ సంవత్సరమూ ఆగష్టు నెల మొదటి ఆదివారం "స్నేహితుల దినోత్సవం."*
*ఈ సందర్భంగా లేఖ కోసం ఓ కవిత.*

ఆస్తీ అంతస్తులున్న వేళ - కొట్టే చప్పట్ల కన్న
ఆపదలో వెన్ను తట్టు-
స్నేహితుడే ఎంతో మిన్న
అం దుకే సృష్టిలో- తీయనైనది స్నేహం
అనుసంధానకర్తగా-
మేలుచేయు పాత్రధారి ఈ స్నేహం
నీ లోపాన్ని నీకే చెప్పగల-
గొప్ప ధైర్యం ఈ స్నేహం
స్నేహితులే లేకుంటే-
సంపూర్ణ వ్యక్తివి కాలేవన్నది చరిత్ర చాటిన సత్యం
మన నిశ్శబ్ధాన్ని సైతం అర్ధం చేసుకో గల్గుట-
స్నేహానికి మాత్రమే సాధ్యం
మనమిచ్చేది మరచీ,
వారిచ్చేది గుర్తుంచుకుంటేనే-
అదీ అసలు సిసలైన స్నేహం
విశ్వాసమనే నీరు- స్నేహమనే వృక్షానికి జీవం
ప్రేమ, కుటుంబ బాంధవ్య, వాత్సల్యాలను-
నడిపించే అద్భుత పథమే ఈ స్నేహం
స్నేహితుని గొప్పను బయట -
అతని లోపాల్ని
అతనికి మాత్రమే చెప్పే భావ సౌందర్యం
ఈ స్నేహం
మదిలో మొదలై, మట్టిలో కలిసేదాకా పయనించగల -
స్వచ్ఛమైన జీవనయానమే
ఈ స్నేహబంధం.








*రచన: కుదమ తిరుమలరావు,*
*జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి పురస్కార గ్రహీత,*
*HM, రాజాం, శ్రీకాకుళం జిల్లా.*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు పేజీ 14లో).

# సమాజ వార్తవాహిని

## ఓ బి సీ - ఒక అవగాహన

మన శిష్ట కరణాలు రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాలచే రిజర్వేషన్ కోసం వెనుక బడిన కులాల జాబితాలో బీసీ D లో చేర్చబడింది.

కానీ కేంద్ర ప్రభుత్వంచే నిర్దేశించబడిన ఇతర వెనుక బడిన కులాల జాబితాలో మన శిష్ట కరణం కులం ను చేర్చలేదు. ఇతర అనగా షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ తప్ప ఇతర వెనుక బడిన కులాలు . మన సామాజిక వర్గం ఓ బి సి లో లేనందున, కేంద్రప్రభుత్వ ఉద్యోగ,విద్య సంస్థలలో రిజర్వేషన్ పొందలేకపోతున్నాము.

గత కొన్ని సంవత్సరాల నుండి మన నాయకులు OBC గురించి పోరాడుతూనే ఉన్నారు. 2009 లో అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ లో మన కులానికి బీసీ డి వచ్చిన తదుపరి 2010 లో దివంగత శ్రీ ఆగూరి జగన్నాథరావు గారి నేతృత్వంలో అప్పటి ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ గారికి OBC గురించి వినతి పత్రం సమర్పించారు.

తదుపరి అంతర రాష్ట్ర శిష్ట కరణ సమావేశం, ఖరగపూర్ లో జరిగినప్పుడు శ్రీ D V కృష్ణారావు గారిని OBC కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది. 2014 లో శ్రీ కృష్ణారావు గారి నేతృత్వం లో శిష్ట కరణ సంక్షేమ సంఘ సభ్యులు OBC కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ, అప్పటి సోషల్ జస్టిస్ మినిస్టర్ శ్రీ తావర్ చాంద్ గెహ్లాట్ గారిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. తదుపరి పలుమార్లు రాజకీయ నాయకుల ద్వారా, ఉన్నత అధికారుల ద్వారా జాతీయ వెనుక బడిన తరగతుల కమీషన్ (NCBC),న్యూ ఢిల్లీ కు వెళ్లి మన కుల స్థితిగతులు ను వారికి వివరించి మనకులానికి obc లో రిజర్వేషన్ కల్పించవలసినదిగా ప్రార్థించారు.

2018 లో అప్పటి వరకు ఉన్న నేషనల్ కమిషన్ ఫర్ అదర్ బాక్వర్డ్ క్లాసస్ కాలపరిమితి ముగిసిన తరువాత,కొత్తగా జాతీయ వెనుక బడిన తరగతుల కమీషన్ ను ఏర్పరుస్తు, దానికి రాజ్యాంగ హోదాను కల్పిస్తూ, పార్లమెంటులో చట్టం చేయడం జరిగింది.

దానికి బీహార్ కు చెందిన శ్రీ భగవాన్ లాల్ సహని నేతృత్వం లో ఒక కమిటీ ని ఫిబ్రవరి 2019 ఆఖరులో కేంద్ర ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారు. దానిలో సభ్యులుగా డాక్టర్ లోకేష్ కుమార్ ప్రజాపతి , శ్రీమతి సుధా యాదవ్, శ్రీ కుషలేంద్ర సింగ్ పటేల్, శ్రీ తల్లోజు ఆచారి గారు ఉన్నారు.

శ్రీ తల్లోజు ఆచారి గారు దక్షిణ భారత దేశం, మరియు తెలంగాణ నాయకుడు కావడం వలన - శ్రీ డి వి కృష్ణారావు గారి నాయకత్వం లోని శిష్ట కరణ సంక్షేమ సంఘం హైదరాబాద్ వారు, 10 మార్చి, 2019 (వారు మెంబర్ గా పదవీ స్వీకారం చేసిన వెనువెంటనే,) కలిసి వారిని సత్కరించడం మరియు OBC కోసం మన విన్నపం ఇవ్వడం జరిగింది. ఆరోజు నుండి ఓ బి సి సాధన కోసం మన ప్రయత్నాలు ఊపు అందుకున్నాయి .

తదుపరి 8జూలై 2019 లో హైదరాబాద్ రవీంద్ర భారతి లో జాతీయ వెనుక బడిన తరగతుల కమీషన్ చైర్మన్ భగవాన్ లాల్ సహని నేతృత్వం లో జరిగిన సమావేశంలో మన కులం తరుపున శ్రీ డి వి కృష్ణారావుగారు మరియు హైదరాబాద్ శిష్ట కరణ సంక్షేమ సంఘ నాయకులు పాల్గొని, మన వాణిని వినిపించడమే కాకుండా, తెలంగాణ బి సి కమీషన్ ద్వారా కూడా మన కులాన్ని, obc లో చేర్చించడానికి NCBC వారికి రికమండేషన్ చేయించడం జరిగింది.

శిష్ట కరణ ఓ బి సి సాధన ప్రయత్నాలలో మరొక మైలు రాయి 25 ఆగస్టు 2019 నాడు విశాఖపట్నం, శ్రీ కుమారి కల్యాణ మండపం, గోపాలపట్నం లో జరిగిన మహా సభ లో పడింది. ఎందరో విశిష్ట అతిథులు విచ్చేసిన ఆ మహా సభకు, శ్రీ కృష్ణారావు గారి నాయకత్వ లోని శిష్ట కరణ సంక్షేమ సంఘం హైదరాబాద్ వారి పిలుపు మేరకు శ్రీ తల్లోజు ఆచారి గారు విచ్చేయడం, శిష్టకరణాలకు ఓ బి సి సింహాద్రి అప్పన్న సాక్షిగా ఇస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

మనప్రయతాలు ఆపకుండా OBC కోసం మన నేతలు ముఖ్యంగా obc కన్వీనర్ అయిన శ్రీ కృష్ణా రావు గారు వారి బృందం ఎప్పటికప్పుడు,ఈ కరోనా సమయం లో కూడా, ఢిల్లీ వెళ్ళడం, అక్కడ NCBC చైర్మన్ గారిని కలవడం, శ్రీ తల్లోజు ఆచారి గారిని కలవడం జరుగుతుంది.

ఈ జూలై నెల 16, 2021ది న శ్రీ తల్లోజు ఆచారి గారిని వారి నివాసం లో శ్రీ కృష్ణా రావు గారి నాయకత్వంలో శిష్ట కరణ సంక్షేమ సంఘ సభ్యులు సర్వ శ్రీ డి వి కృష్ణారావు, బి విజయకుమార్, డి అనంత ప్రసాద్, ఎం. నారాయణ రావు, యు. పార్వతీశ్వర రావు, ప్రతాప్ రాజ్ గార్లు కలిసినపుడు, ఆయన సానుకూలంగా స్పందించి, ఈ పార్లమెంట్ సెషన్ లో మన బిల్లు ప్రవేశపెట్టడం జరుగుతుంది అని చెప్పారు.

సమర్పణ: డొంకాడ అనంత ప్రసాద్, శ్రీ డి వి కృష్ణారావు గారి నాయకత్వంలోని శిష్ట కరణ ఓ బి సి సాధన సమితి లో చురుకుగా పాల్గొంటున్న శిష్ట కరణ సంక్షేమ సంఘం హైదరారబాద్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ

## మిజోరాం గవర్నర్ కు శిష్టకరణాల శుభాకాంక్షలు

విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు, విశాఖపట్నం పార్ల మెంట్ మాజీ సభ్యులు, శ్రీ కంభంపాటి హరిబాబు గారు మిజోరాం గవర్నర్ గా నియమితులైన సందర్భంగా వారిని ప్రజా వైద్యులు, డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు, పి. ఎం. పి. అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖ బ్రాంచ్ కన్వీనర్, డాక్టర్ల బృందం నేడు 9-7-2021 న మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, పి. వి. వి. ప్రసాదరావు పట్నాయక్, కిసాన్ మోర్చా, విశాఖ పార్లమెంట్ జిల్లా, ప్రధాన కార్యదర్శి, మరియు, కనక రాజు, కె. మ్. కె. ప్రసాద్, కె. రాము కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు



వాణిజ్య ప్రకటన






# కీర్తి కిరీటాలు

## చిన్నారులకు అంతర్జాతీయ పురస్కారం

ఇటీవల చెన్నై కి చెందిన సంస్థ నిర్వహించిన కథ చెప్పు నైపుణ్యం పరీక్షలో అద్భుత ప్రతిభ కనపరిచిన చి. మణి పాత్రుని జయదేవ్ కుమార్ (1 వ తరగతి), చి.మణి పాత్రుని లిపి శ్రీవల్లి (2 వ తరగతి) అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుని శిష్టకరణం సత్తా చాటారు. వీరిరువురూ ఎచ్చెర్ల మండలం ముద్దాడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. మణిపాత్రుని వెంకటాద్రి మరియు శ్రావణి దంపతుల పిల్లలు, మరియు శ్రీకాకులానికి చెందిన శ్రీ మణి పాత్రుని నాగేశ్వరరావు గారి మనుమలు, నాగేశ్వర రావు గారు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు శ్రీకాకుళంలో బాల రంజని సంస్థను స్థాపించిన వారు.





## ఏషియన్ చెస్ చాంపియన్ షిప్ లకు సేతు మాధవ్



గత నెలలో జరిగిన ఏపీ రాష్ట్రస్థాయి అండర్-16 ఆన్‌లైన్ చెస్ పోటీల్లో విజేతగా నిలిచిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన సేతు మాధవ్ నేరుగా జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో జరిగిన ఆన్‌లైన్ స్కూల్ నేషనల్స్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో మెరిశాడు. ఎనిమిదో స్థానంలో నిలిచి శభాష్ అనిపించాడు. దీంతో ఆన్ లైన్ ఏషియన్ చెస్ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిథ్యం వహించనున్నాడు.

ఈ పోటీల్లో భారత్ నుంచి పది మంది క్రీడాకారులు పాల్గొంటుండగా... ఇందులో సేతు మాధవ్ కూడా ఛాన్స్ లభించడం గమనార్హం. గత ఐదారేళ్లుగా చెసలో అంచెలంచెలు గా ఎదుగుతున్న సేతుమాధవ్ యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. జిల్లా నుంచి భవి ష్యత్‌లో ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ అయ్యే అవకాశాలు లేకపోలేదు.

సేతు మాధవ్ ప్రస్తుతం పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. పీఎన్‌కాలనీలోని నివాసం ఉంటున్న యల్లుమహంతి వసంత్‌కుమార్, అనూష దంపతుల కుమారుడు.

## DPCA సభ్యులుగా జగన్మోహన రావు

జోన్-1 కి సంబంధించి మన శిష్టకరణ శ్రేయోభిలాషి అయిన శ్రీ పోలుమహంతి జగన్మోహన రావు గారిని జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ (DPCA) మెంబెర్ గా నియమించడం హర్షదాయకం. ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ హోమ్ డిపార్ట్మెంట్ వారు జి. ఓ. ఎం. ఎస్. నం. 72 విడుదల చేసారు.

లేఖ తరపున హృదయపూర్వక అభినందనలు.

## డాక్టర్ కృష్ణ గారికి సత్కారం

కోవిడ్ సెకండ్ వేవ్ లాక్ డౌన్ టైమ్‌లో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సిఆర్‌పిఎఫ్) హెల్ప్‌లైన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తన ఆన్‌లైన్ కౌన్సెలింగ్ సేవలకు గాను డాక్టర్ కృష్ణ గారిని ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వి. సుధాకర్ గారు ఘనంగా సత్కరించారు.



## జ్యోతికుమారికి ఆర్జేడీగా పదోన్నతి

మన శిష్టకరణం రత్నం శ్రీమతి. జ్యోతి కుమారి శేఖరమంత్రి గారు విద్యా శాఖ ప్రాంతీయ ఉమ్మడి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు ఇన్‌చార్జిగా వ్యవహరించనున్నారు. లేఖా ఆమెను అభినందించి, భవిష్యత్తులో ఇలా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరుకుంటుంది.



## శ్రీ శ్రీ కళావేదిక ఉపాధ్యక్షునిగా ఉమా కవి

భోగెల ఉమామ హేశ్వరరావుకి శ్రీకాకుళం జిల్లాశాఖ శ్రీశ్రీ కళావేదిక ఉపాధ్యక్షుడుగా నియమి చినట్లు రాష్ట్ర అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తెలిపారు. గార మండ"లం ఆడవరం పాఠశాలలో ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న డా. బోగెల ఉమా మహేశ్వరరావు (ఉమా కవి) సాహిత్య రంగంలో గత 15 సంవత్సరాలకు పైగా అనేక కార్యక్రమాలను నిర్వహించారు. సాహితీ చైతన్య కిరణాలు, బాల కథానిలయం స్థాపించి కవులకు, పిల్లలకు ప్రతిభను మెరుగుపెట్టే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉపాధ్యాయుడుగా పనిచేసిన పాఠశాలల అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడం ఉన్నతులుగా చేయడమే. కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా చేపట్టామని పేర్కొన్నారు. బోగెల ఉమా మహేశ్వరరావు సుమారు 500 పైగా కవితలు, కొన్ని కథలు రాయడం జరిగింది. ఎన్నో అవార్డులనూ అందుకున్నారు. గురుబ్రహ్మ అవార్డుతో పాటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2019 లో బెంగుళూరు యూనివర్శిటీతో గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు.




### "సహస్ర కవి మిత్ర"

మరో వార్తలో, ఉమా కవి కి హైదరాబాద్‌కు చెందిన తెలుగు కవితా వైభవం వ్యవస్థాపకులు మేక రవీంద్ర ఆధ్వర్యంలో సహస్ర కవితా సమ్మేళనంలో 100 కవితల పోటీలో విజేతగా నిలిచారు. దీనికి గాను మేక రవీంద్ర, ఉమాకవికి సహస్ర కవి మిత్ర బిరుదును ప్రదానం చేసినట్లు వాట్సాప్ సమాచారం, సర్టిఫికేట్ అందజేశారు. సామాజిక అంశాలపై 100 కవితలు రాసినందుకు తనను మేక రవీంద్ర బిరుదును ప్రదానం చేసినందుకు ఉమాకవి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉమాకవికి బిరుదు ప్రదానం చేయుడం పట్ల శసన్నందిరం సభ్యులు, తెలుగు రచయితల వేదిక సభ్యులు, గాజువాకిష్టకరణాల కలం స్నేహితుల సభ్యులు అభినందనలు తెలిపారు.

# సంపాదకీయం

## బంధు ధర్మం


శిష్టకరణ బంధువులు అందరికి ప్రణామములు.

బంధువులు అనే బంధం ముందుగా ఇంట్లో, మనతో పాటే ఉన్నవాళ్లతో మొదలైతుంది.

మనిషి జీవితంలో జన్మనిచ్చిన తల్లి, తండ్రి, తోడబుట్టిన అన్న దమ్ములు, జీవితం పంచుకునే భార్య, వారసులైన కొడుకులు, కూతుళ్ళు.

ఇలా ఎందఱో బంధువులు తారసపడతారు. వీరందరూ ఎల్లప్పుడూ తనతో ఉంటారని, కష్ట సుఖాల్లో తోడు వస్తారని భావించడం మానవ సహజం.

కానీ ఈ బంధాలు అన్ని శాశ్వతం కాదు అని, మనకు జీవితంలోను, తరువాత కూడా తోడు వచ్చే బంధువులు ఎవరో, వారి గురించి చాణిక్యుడు ఒక చిన్న శ్లోకంలో ఎంతో చక్కగా వివరించాడు.



సత్యం మాతా, పితా జ్ఞానం, ధర్మో భ్రాతా, దయా సఖా!

శాంతి: పత్నీ, క్షమా పుత్రా:షడెతె మమ బాంధవా:!!

సత్యమే తల్లి, జ్ఞానమే తండ్రి, ధర్మమే సోదరుడు, దయయే స్నేహితుడు, శాంతి భార్య, వోర్పే పుత్రుడు. ఈ ఆరే మానవునకు నిజమైన బంధువులు అని అర్ధం.

ఏ జీవికైన జన్మనిచ్చేది తల్లి. తల్లి స్థానం మారదు. ఎటువంటి పరిస్థితులలో నైనా, తల్లి ప్రేమ మారదు. అలాగే, సత్యం ఒక్కటే. అది ఎన్నటికి, మారదు.

జ్ఞానం తండ్రి. తండ్రి ఎలాగైతే విద్యా బుద్ధులు నేర్పించి జీవించే ఉపాయాలు నేర్పడం ద్వారా, సుఖవంతమైన జీవితానికి మార్గదర్శకుడు అవుతున్నాడో, జ్ఞానం కూడా మనిషికి సంతోషం గా జీవించడం నేర్పుతుంది. మనిషి పురోగతికి మూలం జ్ఞానమే.

సోదరుడు ఎలాగైతే ఎప్పుడు అండగా నిలుస్తాడో, తోడుగా ఉండి, అభివృద్ధికి బాటలు వేస్తాడో, ధర్మం ఎప్పుడు మనిషికి వెంట నుండి ఆత్మీయతను, అనురాగాన్ని పంచి, ధర్మాన్ని పాటించిన వాడికి అమృత ఫలాలను అందిస్తుంది.

దయ మిత్రుని లాంటిది. మిత్రుని వలే మంచి చెడులను ప్రభోదిస్తుంది.

శాంతి భార్య వంటిది. భార్య సుగుణ శీలి అయితే, ఆ మనిషి జీవితం పూలపాన్పు లాగా ఉంటుంది. భార్య గయ్యాళి అయితే ఆ మనిషి జీవితం నరక ప్రాయం ఔతుంది. అలాగే జీవితంలో శాంతి ఉన్నవాడికి ఇంక ఏ లోటు ఉండదు. శాంతిని అలవరచుకోని మనిషి జీవితం నరకంతో సమానం.

ఓర్పు పుత్రునిలాంటిది. పుత్రుడు ఎలాగైతే నరకం నుండి రక్షిస్తాడు అని నమ్ముతామో, అలాగే ఓర్పు ఉన్న వ్యక్తి యొక్క జీవితం స్వర్గతుల్యమే.

పై శ్లోకం ద్వారా చాణక్యుడు ఒక మనిషి తన జీవితంలో బంధువులు ఎంత ముఖ్యం అని అనుకుంటాడో, అంత కన్నా, సత్యం, జ్ఞానం, ధర్మం, దయ, శాంతి, ఓర్పు అనే ఆరు గుణాలు అంతే ముఖ్యం అని చెప్తాడు.

ఊహ తెలిసిన దగ్గరనుంచి, మరణించే వరకు ఎలాగైతే బంధువులను వీడి పోలేమో, అలాగే ఈ ఆరు గుణాలను ఆజన్మాంతం పాటించాలి అని ఉపదేశించాడు.

మన శిష్టకరణ బంధువులు అందరూ ఈ ఆరు గుణాల ను పాటిస్తూ ఆచరిస్తూ, సమాజ, ఆధ్యాత్మిక, కుటుంబ పరము గా తమ, తమ ఉధ్యుక్త ధర్మాలను ఆచరిస్తూ, సుఖ, శాంతుల్లో ఒలలాడల ని "లేఖ"కాంక్షిస్తుంది.

మీ అందరి బంధువు

సర్వే శిష్టకరణ జన సుఖనోభవంతు

*- జె. వి. చంద్రబాబు*

# ముఖాముఖీ

## స్ఫూర్తితో కూడిన ఉత్సాహం

*శ్రీ బర్లి విజయకుమార్ గారు తమ స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో మన సమాజానికి సేవ చేస్తున్న ప్రముఖ శిష్ట కరణం నాయకులు. ప్రస్తుతం ఆయన శిష్ట కరణ సంక్షేమ సంఘం, హైదరాబాద్, ప్రధాన కార్యదర్శిగా మన కులానికి సేవలందిస్తున్నారు.*

**జీవితం లో కమ్యూనిటీ కార్యకలాపాల కోసం మీ మలుపు ఏమిటి మరియు అది ఎలా జరిగింది?**

2010 సంవత్సరంలో నేను గొప్ప అనుభవజ్ఞుడైన నాయకుడు, శిష్టకరణ కుల బంధు శ్రీ.డి.వి.కృష్ణారావు గారి బృందం, శిష్టకరణం సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ లో చేరి ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశాను. నేను ఆ క్రమం లో కోశాధికారి మరియు ప్రధాన కార్యదర్శిగా పనిచేశాను. మా సంఘ కార్యకలాపాలకు సంబంధించిన అన్ని విషయాలలో నేను మా అధ్యక్షుడు శ్రీ కృష్ణారావు గారికి సహాయం చేస్తాను.

**శిష్ట కరణ సమాజానికి మీరు చేసిన సేవల గురించి తెలియ చేయండి..**

శిష్టకరణం నాయకుడిగా, శుభ మరియు అశుభంతో సహా అన్ని అంశాలలో మన ఆచారాలను నిర్వహించడానికి నేను సేవ చేస్తాను. మా అసోసియేషన్ సభ్యునిగా, శ్రీ కృష్ణారావు గారితో కలిసి 2014 లో న్యూఢిల్లీ వెళ్లి, శ్రీ. ఆర్. కృష్ణయ్యా జాతీయ బిసి అధ్యక్షతన జంతర్ మంతర్ వద్ద జరిగిన బిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నాము. న్యూఢిల్లీలో రాష్ట్రపతి మరియు ఎన్‌సిబిసి చైర్మన్ మరియు సామాజిక న్యాయ మంత్రి మరియు ప్రధాన మంత్రి కార్యదర్శులను మా అధ్యక్షుడు శ్రీ డి.వి.కృష్ణారావు మరియు నా తోటి సభ్యుడు శ్రీ ఎం. నారాయణరావులతో కలిసి OBC గురించి ప్రాతినిధ్యాలను సమర్పించాము. జంతర్ మంతర్ దగ్గర దర్నాలో పోలీసుల లాఠీ ఛార్జ్ కూడా ఎదుర్కొన్నాము.

మా సంస్థ, శిష్ట కరణ సంక్షేమ సంఘం గత 10 సంవత్సరాల నుండి మన సమాజానికి సేవలు చేస్తోంది. రాయఘడ అసోసియేషన్ కు మద్దతు ఇవ్వడానికి మరియు ఖర్గాపూర్‌లో అప్పటి AISKA ప్రెసిడెంట్ శ్రీ దివంగత ఏవిజగన్నాథ రావు అధ్యక్షతన జరిగిన మహిళా సమావేశానికి మొదలగు అంతర్ రాష్ట్ర మీటింగుల్లో నేను మరియు మా ప్రెసిడెంట్ పాల్గొన్నాము. ఆ సమావేశంలో శ్రీ డి.వి.కృష్ణారావుగారి ని జాతీయ ఓబీసీ కన్వీనర్‌గా ప్రకటించడం జరిగింది.

శ్రీ కృష్ణారావు నాయకత్వంలో, మేము విశాఖపట్నంలో NCBC సభ్యుడు శ్రీ తల్లోజు ఆచార్యతో ఒక OBC సమావేశాన్ని నిర్వహించాము మరియు సమీప భవిష్యత్తులో మా సంఘం కోసం OBC కొరకు అతని నుండి ఒక వాగ్దానం అందుకున్నాము. 15 జూలై 2021 న, మేము శ్రీ తల్లోజు ఆచారి గారిని కలిశాము, ఈ సమావేశం లో ఒబిసి బిల్లు ఈ పార్లమెంట్ సమావేశాల్లో సమర్పించబడుతుందని ఆయన పేర్కొన్నారు. మన కులానికి OBC హోదా పొందడం సానుకూల ఫలితాలను ఇస్తుంది.

మా అసోసియేషన్ అధికారికంగా ఒత్తిడి చేయడంలో ఉత్తమంగా ప్రయత్నిస్తోంది మరియు మేము ఆల్ ఇండియా OBC మోర్చా చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ గారిని కలుసుకుని అతని మద్దతును పొందాము.

కోవిడ్ 19 సమయంలో హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాము, ఆహారం, ఆక్సిజన్ సరఫరా చేయడం మరియు వ్యాక్సిన్లను వేయించడం ద్వారా మన సమాజానికి సహాయం చేస్తూ, మన సమాజంలోని కుటుంబాలకు నైతిక మద్దతు ఇవ్వడం జరిగింది. ఎ.పి.లో రాష్ట్ర శిష్ట కరణం ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడానికి మా సభ్యులు మా మద్దతును అందించాము.



బర్లి విజయకుమార్

| | |
|---|---|
| తండ్రి: | శ్రీ. రామచంద్ర రావు, విశ్రాంత ఉపాధ్యాయులు |
| తల్లి: | దివంగత రత్నభారతమ్మ |
| స్వస్థలం: | కందివలస (విజయనగరం జిల్లా). |
| పుట్టిన తేదీ: | 20 జనవరి 1958 |
| జీవిత భాగస్వామి: | కొర్లం కామేశ్వరి, పార్వతిపురం |
| కుమార్తెలు: | సౌజన్య మరియు సౌమ్య. ఇద్దరూ వివాహం అయి, యుఎస్ఎ మరియు చెన్నైలో నివసిస్తున్నారు. |
| విద్య: | డిగ్రీ మరియు బి.ఎడ్, ఎం.ఆర్.కళాశాల, విజయనగరం. |
| కెరీర్: | 1982, ఎస్ జిబిటి ఇన్ ఎయిడెడ్ పోస్ట్, కరణాల బడి, తగరపువలస |
| | 1990, ఆర్జెడిఎస్ఇ కాకినాడ లో జూనియర్ అసిస్టెంట్ |
| | 1992, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ |
| | 2014లో సూపరింటెండెంట్ గా పదవీ విరమణ చేశారు |

**మీ విజయ రహస్యం ఏమిటి?**

స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నా భార్య శ్రీమతి కె.కామేశ్వరి నా సక్సెస్ వెనుక ఉంది.

**లేఖ, ఐక్య వేదికా బృందంపై మీ అభిప్రాయం ఏమిటి?**

లేఖ మరియు ఐక్య వేదిక బృందం మన శిష్ట కరణం సభ్యుల మధ్య ఐక్యత కోసం మంచి సేవలను చేస్తున్నాయని మరియు వివిధ రాష్ట్రాలలో అసోసియేషన్లు అందించిన సేవలను బయటకు తీసుకువస్తున్నాయని నేను చాలా గర్వపడుతున్నాను. వారి నూతన పోకడలను మరియు ఆవిష్కరణలను నేను అభినందిస్తున్నాను.

**మన సమాజానికి మీ సందేశం ఏమిటి?**

ప్రియమైన బంధువులారా, మంచి సేవను ప్రోత్సహించండి, సమాజానికి మీ సహాయం చేయండి మరియుసేవ చేస్తున్న వ్యక్తులకు చేతి ని అందించండి.

*బర్లి విజయకుమార్ భవిష్యత్తు ప్రయత్నాలన్నింటికీ లేఖ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.*

*ఇంటర్వ్యూ చేసినవారు డి.అనంత ప్రసాద్.*

# బహిరంగ వేదిక

## జాతీయ వైద్యుల దినోత్సవ సందేశం

వైద్యం అనేది అత్యంత పవిత్రమైన వృత్తి, ఇది నిరంతరం జరిగే ఒక సామాజిక బాధ్యత, సాటి మనిషి ప్రాణాలుకాపాడడం అంటే అది దైవ కార్యంగా భావించాలి. కులమత భాష, వయోభేదంతో సంబంధం లేకుండా మనము చేతులెత్తి కాపాడమని అడిగే మనిషి ఒకే ఒక్కరూ - అతనే వైద్యుడు. వైద్యో నారాయణ హరి అనే పదానికి అర్థము వైద్యుడు దేవునితో సమానము దీని సారాంశం.



వైద్యులు వారి సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏటా జూలై 1 న ఈ జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ 24 గంటలు నిరంతరంగా సేవలందిస్తానన్నారు. ప్రజలు తమ మీద చూపించిన ఆదరాభిమానాలకి సర్వజ్ఞ కృతజ్ఞుడిని అని తెలిపారు. నిజంగా కరోనా కష్టకాలములో సొంత వారే పక్కన ఉండడానికి ఇష్టపడని పరిస్థితులలో, వైద్యులు తమ ప్రాణాలను అలాగే వారి కుటుంబాలను లెక్కచేయకుండా చేసిన వైద్య సేవలు అజరామరం అయినవి, వెలకట్టలేనివన్నారు. తోటి వైద్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## శిష్టకరణం ఉద్యోగ అన్వేషకుల FB పేజీ

మన శిష్టకరణాల యువత కోసం 12-6-2018 నాడు ఒక ఫేస్ బుక్ పేజి ప్రారంభించడం జరిగింది. దీనిలో ఉద్యోగాలు కావలసిన యువత వారి వివరాలు పోస్టుచేయమని పంపితే దీనిలో ప్రచురిస్తారు. అవి ఎవరైనా పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు లేదా ఉద్యోగాలిచ్చేవారు చూసి ఆఫర్ ఇవ్వడం జరిగే అవకాశం ఉంటుంది. వీరిద్దరికి మధ్య వారధిగా ఇది పనిచేస్తుంది. 12-6 -2018న ప్రారంభించిన ఈ "ఉచితసేవా ఫేస్ బుక్ పేజీ" సరయిన ఆదరణలేక 2019 లో ఆపుచేయడంజరిగింది.

మరలా ఈ మధ్యను యాక్టివ్ చేయడం జరిగింది.


ఉద్యోగం అందించే మన శిష్టకరణాల సంస్థలు ఈ పేజిలోని శిష్టకరణ ఉద్యోగార్థుల వివరాలు చూసి ఎంపికచేసుకొని ఉపాధికల్పించండి. సహాయపడే ముఖ్య వ్యక్తులు మీరే. అలాగే మీ సంస్థలో ఖాళీలను ప్రకటించండి ఉచితంగా. వివరాలు పేజి ఇన్ బాక్స్ కి మెసేజిపంపండి.

ఉద్యోగం కావలసినవారు వారి వివరాలు ఆ పేజి ఇన్ బాక్సుకి మెసేజ్ పంపితే ప్రచురిస్తారు. ఎలాంటి రుసుము లేదు.

1) ఇంటిపేరుతో మీ పూర్తి పేరు
2) తండ్రి పేరు
3) పుట్టిన తేదీ
4) విద్యార్హతలు
5) అనుభవం/ప్రస్తుత ఉద్యోగం
6) ఇమెయిల్ ఐడి
7) మొబైల్ నెంబరు

ఇలా ఈ 7 వివరాలు పంపండి. ఈ పేజిని ఒకసారి చూడండి.

https://www.facebook.com/sistakaranamjobhunters




## చైతన్య కారకులు ఉపేంద్ర రావు

*గ్రీన్ క్లైమేట్ సంస్థ వ్యవస్థాపకులు జె. వి. రత్నం గారు ఫేస్ బుక్ లో పోస్ట్ చేసిన అంశం ఇది. ఒకసారి చదవండి. మనవాళ్ళు సామాజిక చైతన్యం ఎలా తీసుకు వచ్చేవారో తెలుస్తుంది.*

కరకవలస ఉపేంద్ర రావు గారు మా తెలుగు లెక్చరర్.

నేను ఒక తెలుగు దిన పత్రిక లోని పార్ట్ టైం విలేకరిగా పని చేస్తున్న కాలమది.

ఒక రోజు సాయంత్రం 1989వ సంవత్సరం అనుకుంటాను. ఆ తర్వాత రోజు నుండి వారం రోజులు సహకరించాలని కోరారు. విషయం తెలియదు సరే అన్నాను.

తర్వాత రోజు ఉదయం 7గంటలకు ఒక విద్యార్థి వచ్చి మా తెలుగు లెక్చరర్ రమ్మని పిలిచారు అంటే వెళ్ళి చూసి ఆశ్చర్యపోయాను. ఆయనతో 100 మంది విద్యార్థులు ఉన్నారు.

ఏంటంటే ఎన్ ఎస్ ఎస్ వారం రోజులు క్యాంపు అన్నారు. ఎక్కడ అంటే పక్కన ఉన్న ఆదివాసీ గ్రామం నౌగూడలో అన్నారు. అన్ని రోజులు అక్కడే అన్నారు. సరే అన్నాను. ఆ గ్రామానికి రహదారి, విద్యుత్తు సౌకర్యాలు లేవు. దాంతో మొట్టమొదటి రోజు ఉదయం విద్యార్థులు చేసిన అల్లరి నాకిప్పటికీ గుర్తే. కానీ వారు వారం చివరి నాటికి ఆయన గ్రామానికి మట్టి, సళ్ళతో రహదారి నిర్మాణం పూర్తి చేశారు. ఆ రోజు ఇటు గ్రామం లోని ఆదివాసీలు, అటు విద్యార్థుల ఆనందానికి ఎల్లలులేవు. అదే వారికి ప్రధాన రహదారి అయ్యింది. ఇప్పుడు అలికాం-బత్తిలి ప్రధాన రహదారి కానుంది. ఆ రహదారి నిర్మాణం చేసిన విద్యార్థులకు వారు చేసిన కృషి గుర్తుందో లేదో కానీ ఆ ప్రజలకు మాత్రం విద్యార్థులు వేసిన రహదారి అని గుర్తుంది. విశాఖ లోనూ, ఇతర ప్రాంతాలకు వెళ్లి పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు నేను క్లాసు చెప్పే ప్రతి సమయంలోనూ ఈ విషయం వివరిస్తుంటాను. విద్యార్థులు అనుకుంటె ఎంత కష్టమైనా మంచి పనులు కలసి కట్టుగా చేయగలరని. ఈ కాలంలోవిద్యార్థులతో ఆ విధంగా పని చేయించడం గొప్ప విషయం.

మనస్పూర్తిగా మా గురువుగారికి వందనాలు తెలియజేసుకుంటున్నాను.

మీ రత్నం.

## శిష్టకరణ యూట్యూబెర్స్

మీరు యూట్యూబు సభ్యులా? మీ వీడియోలు యూట్యూబులో పెడుతున్నారా? అయితే మీరు ఈ ప్రత్యేక Youtubers-Sistakaranam గ్రూపులో సభ్యులుగా చేరండి లింకు పై క్లిక్ చేయండి.

శిష్టకరణాలసభ్యులు చాలామంది యూట్యూబు ఛానెల్లో తమ స్వంత వీడియోలు, ట్యూటోరియల్స్, షార్టుఫిలిమ్స్ మొదలైనవి క్రియేట్ చేసి పెడుతున్నారు. నాట్యం, సంగీతం, వంటలు, డ్రాయింగ్ లాంటికళలన్నీ పెడుతున్నారు. మన శిష్టకరణాల యూట్యూబర్స్ ని ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ప్రారంభించడం జరిగింది. యూట్యూబు లో సభ్యులుగా ఉన్న మన శిష్టకరణాలందరూ దీనిలో చేరి వారి స్వంత యూట్యూబు లింకులు పోస్టుచేసుకోవచ్చును. మీ యూట్యూబు లింకులు ఈ గ్రూపులో పోస్టుచేసుకోండి ఉచితంగా. శిష్టకరణాలు కానివారి యూట్యూబు లింకులు పెట్టకూడదు.

https://chat.whatsapp.com/JvZmFCRf3hr9wJesfDn6Ig

YouTube

# ఆలంబన క్షేత్రం

## "లేఖ"తో స్పందించిన శిష్టకరణ మానవతా హృదయాలు

విజయనగరం పట్టణంలో శ్రీ పైడితల్లి అమ్మవారి కళ్యాణ మండపంలో శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా విజయనగరం జిల్లా గరివిడి వాస్తవ్యులైన శ్రీమతి భోగిల శ్రీదేవి కి సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమె భర్త అకాల మరణం చెందడం వల్ల, ఆవిడ ఇద్దరు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, ఈ విషయం శిష్టకరణం లేఖ ద్వారా తెలుసుకొని, శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ అనే వాట్సాప్ గ్రూప్ స్పందించి గ్రూప్లో ఉన్న సభ్యులందరికీ మెసేజ్ అందించగా, అందులో ఉన్న కొంతమంది సభ్యులు ఎవరికి తోచినంత వాళ్ళు అమౌంట్ ఇచ్చారు. అందులో సునాబెడ లో ఉంటున్న పాత్రేరు శ్రీనివాసరావు గారు 5, 000/- క్యాష్ మరియు, 9, 000/- విలువచేసే కుట్టు మిషన్ శ్రీదేవి గారికి అందించడం జరిగింది. పాత్రేరు శ్రీనివాస రావు మాట్లాడుతూ మన శిష్టకరణం సంఘంలో పేద వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మన కుల బంధువులకు శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ అనే వాట్సాప్ గ్రూపు వెంటనే స్పందించి అందరినీ కలుపుకుపోయి, వాళ్లకి ఒక రకమైన ఆర్థికంగా భరోసా ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అని చెప్పారు. పక్కి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఈ శిష్టకరణ వెల్ఫేర్ వాట్స్ అప్ గ్రూపు ద్వారా సభ్యుల సహకారంతో మేము చేసిన మూడవ సహాయ కార్యక్రమమని, గ్రూపు సభ్యులు స్వచ్ఛందంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. త్యాడ ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ ఒక శిష్టకరణ కుటుంబానికి చేయూత నిచ్చే ఇటువంటి కార్యక్రమము లో పాల్గున్నందుకు చాలా ఆనందగా ఉందని, శ్రీదేవి కుటుంబంలాంటి మరెన్నో కుటుంబాలకు చేయూత నివ్వాలని, సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని అన్నారు మరియు మిగతా సభ్యులు తల చేయి వేసి 10, 500/- ఇవ్వడం జరిగింది. ఆవిడ బ్రతుకు తెరువు కోసం మొత్తంగా 15, 500 నగదు మరియు కుట్టు మిషను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం అంతా పక్కి ఉమామహేశ్వర మరియు సంజుక్త పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి త్యాడ ప్రసాద్ పట్నాయక్, జి వి ఆర్ పట్నాయక్, అనిల్ కుమార్, బెహరా విజయ, భరత్ తదితరులు పాల్గొన్నారు

.ఈ కింది దాతల కు అభినందనలు

వైద్య మరియు ఆర్థిక సహాయం కోసం ఇప్పటివరకు మొత్తం మొత్తం అందుకున్న నగదు రూ. 15500 / - శ్రీనివాస్ పట్నాయక్ గారు -5000 / - నగదు + టైలరింగ్ మెషిన్ విలువ రూ. 8800 / - ÷ ఆటో ఛార్జీలు రూ. 300 / - ఆయన చెల్లించారు + కొన్ని బొమ్మ బహుమతులు, బలివాడ సత్యారావు గారు. 1000 / -, దుర్గా ప్రసాద్ వీనం గారు 1000 / -, జివిఆర్ పట్నాయక్ గరు 1000 / - సంజుక్త



పట్నాయక్ గారు 500 / -, ఉమా మహేశ్వరరావు పొక్కి 500 / -, విజయ ప్రవర్తన గరు -500 / -, ఆర్ అనిల్ గరు-500 / -, త్యాదా ప్రసాద్ పట్నాయక్ గరు. 500 / -, దివ్యరాజ్ గారు 500 / -, సంజన పోట్నూరు గారు 500 / - (శిష్టకరన అక్యవేధికా సమూహం నుండి), కె సుధాకర్ గారు. 500 / - (సిస్టకరన అక్యవేధికా సమూహం నుండి) రవి కారకవాలాస గారూక్ 500 / - ఐక్యవేదిక బృందం), వాడాడ వివేక్ గారు - 500 / - (ఐక్యవేదిక బృందం), గౌరీ పట్నాయక్ గారు -5 00 / -, కృష్ణ మనోహర్ గారు - 500 / -, నరేష్ పట్నాయక్ గారు - 300/-, వాండ్రంగి తిరుమలరావు గారు 300/-, కొట్టక్కి త్రినేష్ కుమార్ గారు - 300 / -, శివ ప్రసాద్ పట్నాయక్ గారు, 300 / -, లక్ష్మి బలివాడ గారు. 300 / - అభినందనలు ఉమా మహేశ్వరరావు పక్కి


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి.

SOLEN PHARMACEUTICALS Enriching lives......

సంప్రదించండి : 8074800939


## శిష్టకరణం విద్యార్థుల కోసం ఉపకార వేతనాలు





శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్
& శ్రీమతి కరకవలస నవనీతం స్కాలర్‌షిప్

శ్రీ పురిటి వెంకట రమణ
& శ్రీమతి పురిటి గిరిజ స్కాలర్‌షిప్

- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

## రెడ్ క్రాస్ సేవలు

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ చైర్మన్ శ్రీ. పోలుమహంతి జగన్మోహన రావు గారి సూచనల ప్రకారం 19-7-2021 సోమవారంనాడు ఈ దిగువ కార్యక్రమాలు చేపట్టడం జరిగినది.

1) కరోనా రెండవదశ ప్రభావం వలన కరోనా బాధితులు కొరకు సింగపూర్ రెడ్ క్రాస్ సొసైటీ వారు, నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యం తో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ద్వారా జిల్లా రెడ్ క్రాస్ వారికి అందజేయడమైనది. కరోనా బారిన పడిన ఒడిస్సా రాష్ట్రం, రాయిఘడ జిల్లా, శ్రీకాకుళం పట్టణంనకు చెందిన ఒక మహిళ, ఇద్దరు పురుషులకు 10 లీటర్లు (రెండు) 5 లీటర్లు సామర్థ్యం గల (మూడు) ఆక్సిజన్ యంత్రములను అందజేయడమైనది. ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ కొరకు మరొక ముగ్గురు ఫోన్ ద్వారా రెడ్ క్రాస్ కు సంప్రదించారు.

2) రెడ్ క్రాస్, శ్రీకాకుళం జిల్లా శాఖ వారు సి. వి. నాగ జ్యోతి వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ వారి సౌజన్యంతో శ్రీకాకుళం పట్టణం మరియు పరిసర ప్రాంతాల నందు యాచకులకు, పేద ప్రజలకు 100భోజన ప్యాకెట్లును పంచడం జరిగినది.



ఈకార్యక్రమాలలో రెడ్ క్రాస్ బి. శ్రీధర్, లక్ష్మణరావు, జగదీష్ మరియు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలంబన క్షేత్రం

## బోసి నవ్వు కు ప్రాణం పొయ్యండి

మన గ్రూప్ బందువులు నాగమంత్రి అనూష గారి దగ్గరి బంధువులు నాగమంత్రి రామన్ మరియు నాగ మంత్రి జ్యోష్ణ దంపతుల కుమార్తె నాగమంత్రి ఖ్యాతి, ఆరు నెలలు.

ఈ పాప స్పైనల్ మస్క్యూలర్ అట్రోఫీ SMA Type 1 అనే వ్యాధితో బాధ పడుతుంది. ఈ వ్యాధి వలన నరములు, కండరాలు దెబ్బతిని పాలు త్రాగడం, ఊపిరి పీల్చటం, మెడ ఎత్తడం, కూర్చోటం కష్టం అవుతుంది. ట్రీట్మెంట్ చెయ్యక పోతే పాప ప్రాణాలకే ప్రమాదం

దీని ట్రీట్మెంట్ కోసం అమెరికా నుండి ఒకే ఒక్క ఇంజెక్షన్ తెప్పించాలి. దానికి ఖర్చు చాలా అధికంగా ఉండడం వల్ల పాప తల్లి తండ్రులు క్రౌడ్ ఫండింగ్ చేస్తున్నారు. కనీసం ఆ పెద్ద అమౌంట్ కలెక్ట్ అయినంతవరకయినా పాప ప్రాణాలని నిలబెట్టుటకు మనం చేసే ప్రయత్నం. ఈ విషయమై నేను మరియు సంజుక్త పట్నాయక్ గారు అనూష పట్నాయక్ గారితో మాట్లాడాము. మన గ్రూపు నుండి ఎంతో కొంత సాయం చేద్దాం.

మీకు తోచినంత సహాయం చెయ్యండి. సహాయం చెయ్యాలని అనుకునే వాళ్లు నా నంబర్ కి గూగుల్ పే or ఫోన్ పే గాని చెయ్యగలరు. సహాయము చేసిన సేవా మూర్తుల వివరాలు గ్రూప్ లో వెల్లడించబడ్తాయి.

ఆఖరు తేదీ7/08/2021. 8/08/21. న పూర్తి ఫండ్ అందరి సమక్షంలో వారికి అందచేయబడుతాది.

ఉమా మహేశ్వరరావు పక్కి.

ఫోన్ పే. గూగుల్ పే no —93922 34863.






## సేవాధృక్పథం

శ్రీకాకుళం పట్టణం చిన్నబజార్, బలిజిపల్లి వారి వీధి కి చెందిన శ్రీ దుర్గ మహంతి రామారావు గారు వారి కుమార్తె చి. దుర్గ మహంతి సేతుమధవి గారు మానవతా దృక్పథంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నడపబడుచున్న శాంత కళ్యాణ్ అనురాగ నిలయంలో చిన్నారులకు మరియు సి. వి నాగజ్యోతి ఆనంద నిలయంలో ఉన్న వృద్ధులకు ఆశ్రమ నిర్వహణ కు గాను సుమారు మూడు వేల ఐదు వందల రూపాయల విలువైన కిరాణా సామగ్రి అందజేశారు.

రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ పి. జగన్మోహన్ రావు గారు మరియు కమిటీ సభ్యులు, దాతలను అభినందించారు.






ప్రవేశ పరీక్షల్లో తమ పెర్సెన్టైల్ శాతం పెంచాలనుకునే మన కమ్యూనిటీ సభ్యులకు మద్దతు మరియు మార్గదర్శనం కొరకు, దయచేసి విశాఖపట్నంలోని ఒక కార్పొరేట్ కాలేజీలో ఐఐటి-జెఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ డ్ కొరకు మ్యాథ్స్ లో సీనియర్ ఫ్యాకల్టీ అయిన బికె శేఖర్ ని సంప్రదించండి - 6303127026. రెసిడెన్షియల్: మధురవాడ.

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## శిష్టకరణ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం

శిష్టకరణ సంక్షేమ సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో చాలాకాలం తరువాత ఏర్పాటు చేసిన ఫిజికల్ మీటింగ్ అగుటవలన అత్యధిక సంఖ్య లో సభ్యులు పాల్గొన్నారు. జాతీయ శిష్టకరణ ఒ. బి. సి సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన అజెండా ఆంశాలైన ఓబీసీ సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ, శిష్టకరణ కులాభివృద్ధి, సంక్షేమం ఆంశాలపై సుధీర్ఘంగా చర్చలు జరిగాయి. ముఖ్యంగా శిష్ట కరణం Covid 19 Help line Hyd కార్యక్రమం పై సభ్యులు ఆనందం వ్యక్త పరచి, హెల్ప్ లైన్ సహాయక బృందాన్ని ప్రశంసలతో ముంచెత్తారు.. ఇందులో భాగంగా జాతీయ ఓబీసీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారి 60వ వసంతోత్సవం సందర్భంగా వారిని సతీ సమేతంగా కార్యవర్గం తరపున కేక్ కట్ చేయించి, ఘనంగా సత్కరించటం జరిగింది.. ఈ సమావేశానికి ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన శిష్టకరణ ఐక్యవేదిక, లేఖ పత్రిక బృంధ సభ్యులు శ్రీ ధశమంతుని నరేష్ కుమార్ గారు, శ్రీ మంత్రి నరసింహ రావు గారు, శ్రీ శేఖరమంత్రి నరహరి నాథ్ గారు, శ్రీ జె వి చంద్రబాబుగార్లకు జాతీయ శిష్టకరణ ఓబీసీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారి సమక్షంలో ఘనంగా సత్కరించటం జరిగింది. శిష్టకరణ ఐక్య వేదిక, లేఖ ప్రథమ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్ గారు ఉపాధ్యక్షులు హరగోపాల్ గారు, ఆర్. శేషగిరిరావు గారు, గౌరవ సలహాదారులు పార్ధసారధి గారు, కోశాధికారి యు. పార్వతీరావు గారు, అడిషనల్ ప్రధాన కార్యదర్శులు డొంకాడ అనంత ప్రసాద్ గారు, మోటూరి నారాయణ రావు గారు, సంయుక్త కార్యదర్శి ప్రకాష్ రావు గారు, మహిళా కార్యదర్శి అరసాడ సత్యలక్ష్మి గారు, మోటూరి జయశ్రీ, కోట శేషారత్నం గారు సభ్యులు బీటీ రమేష్ గారు, కొట్టక్కి వెంకటేశ్వరరావు గారు, ఢిల్లీ శంకర్ పట్నాయక్ గారు, శంకర్ పట్నాయక్ గారు, ఆనంద్ పట్నాయక్ గారు, డి. సంతోష్ గారు, చౌదరి దుర్గా ప్రసాద్ గారు తో పాటు అనేక మంది సభ్యులు పాల్గొన్నారు.





## చర్చా గోష్ఠి

హైదరాబాదులో మన శిష్టకరణ నాయకులు, జాతీయ శిష్టకరణ ఓబిసి సాధన సమితి అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు గారింటివద్ద 8-7-2021 గురువారంనాడు తేనీటివిందును స్వీకరించి భవిష్యత్తు ప్రణాళికలగురించి జరిపిన చర్చాగోష్ఠిలో పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు శ్రీమతి సంధ్య అక్క గారు, శ్రీ పాశం యాదగిరిగారు, తెలంగాణా స్టేట్ ఆర్ టి సి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు శ్రీ రాజా రెడ్డి గారు మరియు శ్రీ హనుమంతు గారు. తదితరులు.



## లేఖ సభ్యులకు సత్కారం

శిష్టకరణంలేఖ టీమ్ సభ్యులు శ్రీ దశమంత్రి నరేష్ కుమార్, శ్రీ మంత్రి నరసింహారావు, శ్రీ శేఖరమంత్రి నరహరి నాథ్ మరియు శ్రీ జన్నుమహంతి వెంకట చంద్రబాబు గార్లు హైదరాబాదు శిష్టకరణసేవాసంఘం SWA వారిచే సన్మానించబడినందుకు అభినందనలు. ఈ సన్మాన కార్యక్రమానికి పనివత్తిడి వలన హాజరవలేకపోయిన శ్రీ కరకవలస రవి తదితరులకూ అభినందనలు తెలియజేస్తున్నాను. శిష్టకరణం లేఖ టీమ్ ప్రతిష్ఠాత్మకంగా పనిచేస్తూ సత్ఫలితాలను ఇవ్వగలుగుతున్నందుకు మరోసారి అభినందనలు. మీ భావిప్రణాళికలన్నీ విజయవంతమై కీర్తిని చేకూర్చాలని కోరుకుంటున్నాను.

సదాశివుని లక్ష్మణరావు



## ఓబీసీ ఆంశంపై సానుకూలంగా స్పందించిన తల్లోజు ఆచారి

ఎన్ సీ బీసీ కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారిని కలిసిన జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారు, తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం సభ్యులు

శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు పార్లమెంట్ కు ప్రతిపాదనలను పంపించటం జరిగిందని ఎన్ సీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గారు తెలిపారు. జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారి నాయకత్వంలో జాతీయ వెనుకబడిన కులాల కమిషన్ సభ్యులు మాన్యశ్రీ తల్లోజు అచారి గారిని శుక్రవారం ఆయన నివాసంలో కలవటం జరిగింది. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి గారితో ఓబీసీ ఆంశాన్ని సుదీర్ఘంగా చర్చించటం జరిగింది. ఈ విషయమై ఆయన సానుకూలంగా స్పందించారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో శిష్టకరణ ఓబీసీ జాబితాలో చేర్చే అంశంపై పార్లమెంట్ కు ఎన్ సీ బీసీ సిఫార్సులను పంపించటం జరిగిందని, ఓబీసీ లో శిష్టకరణాలను చేర్చే ప్రక్రియ తుది దశకు చేరినట్టు ఆయన వెల్లడించారు. ఎన్ సీబీసీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారిని కలిసిన వారిలో జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారితో పాటు తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్ గారు, కోశాధికారి ఉరిటి పార్వతీశ్వరరావు గారు, అడిషనల్ ప్రధాన కార్యదర్శులు డొంకాడ అనంత ప్రసాద్ గారు మోటూరి నారాయణ రావు గారు, తమిర్సి ప్రతాప్ రాజ్ గారు, పలువురు సంఘ సభ్యులు ఉన్నారు



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## రాష్ట్ర శిష్టకరణ కార్యవర్గ సమావేశం

**తూర్పు గోదావరి జిల్లా తుని లో పి ఎస్ పి ఫంక్షన్ హాల్ వేదికగా అంగరంగ వైభవంగా పూర్తి చేసుకుంది**

తొలుత స్వర్గీయ కళామిత్ర, బి సి సాధకులు ఏ వి జగన్నాధరావుపట్నాయక్ గారి చిత్ర పటానికి పూలవేసి కార్యక్రమం ప్రారంభించి, ప్రతిష్టకరమైన శిష్టకరణ సంఘాలు చరిత్ర మసక బారకుండా, శిష్టకరణ బంధువులు మనోభావాలు దెబ్బతినకుండా ఎలా వ్యవహరిం చాలి, భవిష్యత్ శిష్టకరణ సమాజం ఎవ్విదంగా ముందుకు తీసుకొనివెళ్ళాలి వంటిపలు అంశాలపై శిష్టకరణ హేమాహేమీలు రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు పొలమంతి ఉమామహేశ్వరావుగారు, జాతీయ ఓ బి సి కన్వినర్, హైదరాబాద్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌ డి వి కృష్ణా రావు గారు పలువురు శిష్టకరణ నాయకులు అడిగిన ప్రశ్నలకు నివృత్తి చేస్తూ సమాధానాలు ఇస్తూ, వాడిగా, వేడిగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిధి గా హాజరైన స్థానిక ఏం ఎల్ ఏ గౌ గొల్ల బాబురావు గారు మన శిష్టకరణ సమాజం గూర్చి సమాజం లో మన విలువలు గూర్చి స్ఫూర్తి దయాకమైన ప్రసంగం పలువుర్ని ఆకట్టుకుంది. తన వంతు కృషిగా మన సమాజానికి స్థలం కుడా కేటాఇస్తే ఈ కార్యక్రమంని అవలీల గా పూర్తి చేయుటకు సహకరించిన వకీల్ సా బ్ శ్రీనివాస్ పట్నాయక్ గారు నిర్మాణ కార్యక్రమం పూర్తిచేయుటకు ముందుకు వచ్చారు వారు అభినందనీయులు. గౌ డివి కృష్ణా రావు గారు మాట్లాడుతు ఓ బి సి తదితర అంశాలు పై క్షున్నంగా వివరించారు ఈ కార్యక్రమం లో పలువురు శిష్టకరణ నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడిం చారు ఈ కార్యక్రమం లో పోలుమహాన్తి ఉమా మహేశ్వరావు గారు, డి వి కృష్ణా రావు గారు జయ బాబు గారు, బి వెంకటరావు గారు, డబ్బి రు వెంకట్రావు గారు, బలివాడ, శివ కుమార్ గారు, ఓబీసీ కన్వినర్ సింహగిరి పట్నాయక్ గారు, రఘుపాత్రుని సాయి బాబా గారు. సదాశివుని కృష్ణ గారు, వీణం శ్రీనివాస్ గారు, జి ప్రభాకర్ దాస్ గారు, బగ్గాం సుధాకర్ గారు, సదాశివుని లక్ష్మనరావు గారు, అక్కుమహాన్తి రాజా గారు, కె శ్రీనివాస్ గారు, పి ఎస్ ఎస్ ప్రకాష్ గారు, గుమ్మ ఉమా శంకర్ గారు, డబ్బీర్ సత్య ప్రసాద్ గారు, పి వి టి రమణా రావు గారు, ఏం పి గౌరీస్వర్రావు గారు, రఘు గారు పెదపెం కి శ్రీరామ్ గారు మరియు స్థానిక శిష్టకరణ నాయకులు, శిష్టకరణ యూవత అధ్యక్ష కార్యదర్శలు సురేష్ గారు, వీరబాబు గారు, పెందుర్తి శిష్టకరణ నాయకులు చంద్రమౌకాళీ గారు మరియు కంచరపాలెం ప్రధాన కార్యదర్శి హరిబాబు బలివాడ గారు, ఇంకా ఎవరి పేరు మర్చిపోయినా క్షమించగలరు.



## “ఓబీసీ సాధనకు కృషి చేస్తా”

మెరుగైన వృత్తి, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కేంద్ర బీసీ జాబితాలో చేర్చాలని దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్ అంగీకార యోగ్యమైనదని పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఏ. పి. శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎస్. ఎస్. పి కంమ్యూనిటి హాల్లో జరిగిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్టకరణ సామాజిక వర్గ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం ఇప్పటికే గుర్తించిందన్నారు. ఈమేరకు ఓబీసీ సాధనకోసం తనవంతు కృషి చేస్తానన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో వెనుకబడిన శిష్టకరణాను బీసీ లు గా గుర్తించి కీర్తిని పొందారని గుర్తుచేశారు. శిష్టకరణ కొర్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ మాట్లాడుతూ పేదల సంక్షేమం పట్లా వైసీపీ ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రతి జిల్లాకు సమన్యాయం చేయడంలో కులసంఘాల మనోభావాలను లోతుగా పరిశీలించ వల్సివుందన్నారు. కార్యక్రమంలో భాగంగా సభ్యులతో సమీక్ష అనంతరం పలు అంశాలపై ఏకాభిప్రాయం తో తీర్మానం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జయ ప్రకాష్ మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన అనుమానాలను నివృతి చేశారు. శిష్టకరణ తెలంగాణా, ఏపీ కన్వీనర్ లు డి వి. కృష్ణారావు, ఎం. సింహగిరి పట్నాయక్ లు ఓబీసీ కోసం విస్తృతంగా జరుగుతున్న కృషిని, కార్యాచరణ లను సభ ముందుంచారు. అనంతరం సంఘం ఐక్యత కు, విస్తరణ కు విశేషం గా కృషి చేస్తున్న పలువురు నాయకులను ఈసందర్భంగా వక్తలు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కోశాధికారి బద్రిమహాంతి వెంకటరావు, సాయిబాబు, గుమ్మా ఉమామహేశ్వరరావు, ప్రకాశ్ రావ్, వెంకటేష్, రాజా బాబు, శ్రీనివాస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు





## ఉపముఖ్యమంత్రితో సమావేశం

5-7-2021 నాడు గౌరవనీయ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ధర్మాన కృష్ణదాస్ గారిని మబుగాం గ్రామంలో వారి స్వగృహంలో కలిసి బుధవారం నాడు వారి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు మన శిష్టకరణ నాయకులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు, అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టరు సదాశివుని కృష్ణ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణఓబిసిసాధనసమితి కన్వీనరు మురహరిరావు సింహగిరిపట్నాయక్ గారు, రెడ్ క్రాస్ ఛైర్మన్ పోలుమహంతి జగన్మోహనరావు గారు, శ్రీకాకుళం జిల్లా శిష్టకరణసంఘం అధ్యక్షులు బలివాడ మల్లేశ్వరరావు గారు, శ్రీకాకుళం పట్టణసంఘం నాయకులు శ్రీ డబ్బీరు శ్రీనివాస్ గారు, డి వి రఘుగారు, యస్ ప్రభాకరరావుగారు, వెంకుమహంతి మధు గారు, బెహరా మోహనరావు గారు మరియు పెదపెంకి శ్రీరామ్ కుమార్ గారు తదితరులు. వారి జన్మదినం (జూలై 7) సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను శ్రీ కృష్ణదాసుగారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## ఓబిసి సభ్యునికి ప్రతిపాదన

మన శిష్టకరణం నాయకులు ఓబిసి కమీషన్ మెంబరు శ్రీ బెల్లాన చంద్రశేఖర రావు, MP, విజయనగరం గారి ని మర్యాదపూర్వకంగా కలసి, రాజాం ప్రాంత శిష్టకరణ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం తరపున ప్రాతినిధ్యాన్ని సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్లు కె.అప్పారావు, వి.అరుణకుమారి, చీపురుపల్లి శిష్టకరణం సంఘం అధ్యక్షుడు, ఆర్. శివ ప్రసాద్, చీపురపల్లి ఎఎంసి డైరెక్టర్ ఆర్. భారతి, పి.అప్పల దాస్, ఎపి. శ్రీనివాస రావు, డి.ఆర్. కిషోర్ మాస్టర్ మరియు Adv R. E. Ch. జయదేవ్ గార్లు పాల్గొని మన శిష్టకరణం సంఘానికి ప్రాతినిధ్యం వహించారు.

## చిలకపాలెం లో సన్మానం

రాష్ట్ర శిష్టకరణ అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు గారికి, శ్రీ సింహగిరి పట్నాయక్ గారి సమక్షంలో, చిలకలపాలెం యూత్ సభ్యులు సన్మానం చేయడం జరిగింది.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శిష్ట కరణ కార్పొరేషన్ మీటింగ్

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర శిష్టకరణ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ కంఠి మహంతి అనూష పట్నాయక్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఆదివారం ఏపీ శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మొదటి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి శిష్టకరణాలను బీసీలుగా గుర్తించారని, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శిష్టకరణాల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేశారని కొనియాడారు.

బీసీలుగా ఉన్న శిష్టకరణాలను ఓబీసీలుగా గుర్తించాలని పార్లమెంట్‌కు పంపామని, త్వరలోనే ఓబీసీలుగా గుర్తిస్తూ ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఆమె అన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్లు అందరితో ఢిల్లీకి వెళ్లి సంబంధిత అధికారులను కలిసి ఆమోదం పొందేలా కృషి చేస్తామని అనూష పట్నాయక్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో శిష్టకరణాలు ఎంతమంది ఉన్నారన్న సమాచారాన్ని గ్రామ, వార్డు, సచివాలయాల ద్వారా పొందేలా చూస్తున్నామన్నారు. కొన్ని ప్రాంతాల్లో కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘాల ప్రతినిధులు ఎస్ ఎన్‌కే మహంతి, కేఎంవీఎస్ నాగేశ్వరరావు, మంత్రి రాజశేఖర్, బీవీఎన్ పాత్రో, చంద్రమౌళి తదితరులు ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. సమావేశంలో డైరెక్టర్లు డి.అలేఖ్య, అరుణకుమారి, శారదమ్మ, వి.రాధ, అప్పారావు, పి.రామకృష్ణ, రమణమూర్తి, పి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## మొక్కల విరాళం

ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ నడుము బిగించాలి అని మాజీ జడ్పీటిసి డా. నిమ్మన దాసు అన్నారు. తన తల్లి సంయుక్త పట్నాయిక్ జ్ఞాపకార్థంగా ఉపాధ్యాయుడు లింగరాజు పట్నాయక్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జింకిభద్ర కు 30కి పైగా మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ తామాడ పద్మావతి, ఉప సర్పంచ్ జానకిరావు, కంచిలి విద్యాశాఖాధికారి సప్పటి శివరాం ప్రసాద్, తామాడ చంద్రశేఖర్, పుచ్చల కృష్ణా రావు, బత్తుల రమేష్, సీతయ్య, అజయ్, వాసు పానిగ్రాహి, బెంకిలి సర్పంచ్ ప్రతినిధి ధర్మేంద్ర, ఇరోతు రాజు లతో పాటుగా ప్రధాన ఉపాధ్యాయులు బెహరా వేణుగోపాలరావు, మాధవ రావు, మార్పు రవి, జోగారావు, ముకుంద రావు, పురుషోత్తం లు పాల్గొన్నారు.



## స్మృతి పథంలో...

1) సరిగ్గా నాలుగేండ్ల క్రితం ఆదివారం 16-7-17 నాడు వైజాగు శిల్పారామంలో శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లా శిష్టకరణనాయకుల ఓబీసీ సాధనకు సమావేశం జరిగినది. రాష్ట్ర నాయకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు హాజరైన ప్రముఖుల్లో ఉన్నారు. ఆ ఫోటో మీ కోసం.

2) సరిగ్గా నాలుగేండ్ల క్రితం 17-7-2017 నాడు గాజువాక శిష్టకరణసంఘం పద్దెనిమిదవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. బిజేపీ వైజాగు మహిళామోర్చా నాయకురాలు శ్రీమతి ప్రేమా పట్నాయక్ హాజరైన ప్రముఖుల్లో ఉన్నారు.

3) శిష్టకరణ ఓబీసి సాధన కోసం ఆరేళ్ళక్రితం 2015 సంవత్సరంలో శిష్టకరణ అతిరథమహారథులైన నాయకులు మన జాతిరత్నం కీ. శే ఏ వీ జగన్నాథరావు పట్నాయక్ గారి నాయకత్వంలో "ఛలో ఢిల్లీ" కార్యక్రమంలో భాగంగా గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీగారిని కలిసి వినతిపత్రం అందజేశారు. అదే స్ఫూర్తి ద్విగుణీకృతమై ప్రస్తుత నాయకులు కూడా శిష్టకరణ ఓబీసీ సాధనకు సాయశక్తులా పాటుపడుతున్నారు. వీరందరికీ అభినందనలు తెలుపుదాం.

- ఎస్ లక్ష్మణ రావు




## దివంగత నేత కు నివాళి

కీ. శే. వైయస్ రాజశేఖరరెడ్డి గారి 72 వ జయంతి సందర్భంగా విజయనగరం జిల్లా శిష్టకరణసంఘం ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శిష్టకరణాలకు చేసిన సాయాన్ని, బిసి-డి లో చేర్చడానిని గుర్తుచేసుకుని కృతజ్ఞతలుతెలిపారు. విజయనగరం మునిసిపల్ కాంప్లెక్సులో గల కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ యం పి గౌరీశ్వరరావు, ప్రధానకార్యదర్శి, విజయనగరం జిల్లా శిష్టకరణసంఘం, శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్, ప్రధానకార్యదర్శి, విజయనగరం పట్టణ శిష్టకరణసంఘం, శ్రీ బగ్గాం వెంకటేశ్వరరావు, శ్రీ రాజు, శ్రీ కామేష్, శ్రీ జగదీష్ మరియు శ్రీ రమణ తదితరులు పాల్గొన్నారు



## శ్రీమతి భారతి గారికి సన్మానం

చీపురుపల్లి లైన్స్ క్లబ్ లో శిష్టకరణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీమతి రఘుపాత్రుని భారతీ గారు (W/o శివప్రసాద్, అధ్యక్షులు) నూతనంగా చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో డైరెక్టర్ పదవిబాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందన సన్మానం జరిగింది.

Ch. కేశవరావు మాస్టర్ అధ్యక్షతన జరిగిన సభలో, జిల్లా అధ్యక్షులు ఆనంద పట్నాయిక్, గౌరవ అధ్యక్షులు కుప్పిలి సాగర్ మాస్టర్, KVSN మూర్తి, సంఘ ప్రధాన కార్యదర్శి ప్రభాత్ కుమార్, ఉపాధ్యక్షులు ఆర్. శ్రీను (నెట్ శ్రీను), కుప్పిలి సురేష్, కోశాధికారి కుప్పిలి శ్రీను, న్యాయ సలహా దారులు ఆర్. నాగభూషణ రావు, , ఆర్గనైజర్ సునీతారాణి, జనరల్ సెక్రటరీ కుప్పిలి కాశీ, వెంకుమహంతి వేణు, సభ్యులు ఆర్. శశిభూషణ్, రాఘవ మాస్టర్, ఆర్. రవి, ఆర్. రమణ, ఆర్. కిషోర్, కె. ఆనంద ప్రభాకర్, గార సురేష్, జోజి, ఉరిటి ఆనంద్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఒడిశా

## డాక్టర్ భీమారావుకు అవార్డు




ఒడిశాలోని ఆర్యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నిర్వహించిన 10వ సైన్స్ అండ్ టెక్నాలజీ అవార్డ్స్, 2021 ఎడ్యుకేషన్ ఎక్స్ పోలో డాక్టర్ రఘుపాత్రుని భీమారావుగారు అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ రీసెర్చ్ అందుకున్నారు.

## వీడ్కోలు, అమృత రావు గారు

శ్రీ కుప్పిలి అమితరావు గారు శిష్టకరణ్ అసోసియేషన్, భువనేశ్వర్ కు కోశాధికారి ఆయన బదిలీ నిమిత్తం కాకినాడ నాగార్జున ఫెర్టిలైజెర్ కు వెంటనే వెల్లడముమ్ వలన అసోసియేషన్ తరుపున ఆయనకు వీడ్కోలు సన్మానం చేయడం జరిగింది.-అభినందనలు తో రఘుపాత్రుని భీమా రావు



## "నా" అను సూత్రాలు ఎన్నడూ మారవు

లౌకిక జ్ఞానం మరియు ఆధ్యాత్మిక జ్ఞానం గురించి ఆలోచించండి. తనను తాను విశ్వసించే వ్యక్తి దేవుణ్ణి నమ్ముతాడు. మనం ఉదయం నుండి పడుకునే వరకు "నేను", "నేను", "నేను" అని పదే పదే చెబుతూనే ఉంటాము. ఈ "నేను" ఎవరో మనం ఎప్పుడైనా ఆలోచిస్తామా? అలాగే నా శరీరం, నా మనస్సు, నా తెలివితేటలు, నా ఇంద్రియాలు అని పునరావృతం చేస్తాము. కానీ, ఈ "నేను" ఎవరు, ఈ అంశాన్ని ఎవరూ విచారించడం లేదు. ఇది తెలియకుండా, మన విద్య యొక్క ఉపయోగం ఏమిటి? ఇది నా వస్త్రం అని మనం చెప్పినప్పుడు, అది వస్త్రం కి భిన్నం అని అర్థం. అదేవిధంగా, ఇది నా శరీరం అని చెప్పినప్పుడు, మీరు శరీరానికి భిన్నంగా ఉంటారు. ఈ అంశాన్ని విచారించండి. ఇది మీ శరీరం అని మీరు చెబుతారు, కానీ మీరు శరీరం అని చెప్పడం లేదు. అందువల్ల, మీరు ఎవరు అనే విషయాన్నీ విచారిస్తే, ఈ "నేను" సూత్రం ఆస్తుల యజమాని స్థానంలో ఉంది. యజమాని ఉన్నప్పుడు మాత్రమే నా భూమి, నా ఇల్లు, నా కారు అని చెప్పడం సాధ్యమవుతుంది. ఒకవేళ యజమాని స్వయంగా లేనట్లయితే, "నేను", నా ప్రశ్న ఎక్కడ ఉంది? "నా" సూత్రం మార్పు లేని అస్తిత్వం, అది దైవత్వం. మనం విచారణ ప్రక్రియ ద్వారా దైవత్వాన్ని, అంటే ఆత్మ తత్వాన్ని, గుర్తించగలగాలి. ప్రతి వ్యక్తి తన ముప్పావు వంతు సమయాన్ని విచారణ కోసం మరియు నాల్గవ వంతు సమయాన్ని సాధనకోసం కేటాయించాలి. ఈ రెండింటినీ కలిపినప్పుడు మానవ జీవితం అర్థవంతంగా మారుతుంది. సమయాన్ని వృథా చేయవద్దు. మీ శరీరాన్ని పనికిరాని అన్వేషణల్లో నిమగ్నం చేయవద్దు. ఉద్దేశపూర్వక కర్మల్లో మిమ్మల్ని మీరు నిమగ్నం చేసుకోండి. అప్పుడే మన జీవితం పరిశుద్ధం అవుతుంది.

నమే పార్థస్తి కర్తవ్యమ్ త్రిష లోకేషు చింతన... నేను చేయడానికి కర్తవ్యం లేదు, నేను సాధించడానికి ఏమీ లేదు, అయినప్పటికీ నేను కర్మ చేస్తున్నాను. ఇది గీత యొక్క అత్యంత ముఖ్యమైన సందేశం

*జక్కువ చక్రవర్తి పట్నాయక్,*
*9437035608, భువనేశ్వర్, ఒడిశా*

## పూరి రథయాత్ర

పూరి జగన్నాథ్ ప్రభువు యొక్క రథయాత్ర లేదా కార్ ఫెస్టివల్ అత్యంత ప్రసిద్ధ మరియు అత్యంత అద్భుతమైన పండుగ, ఇది భారతదేశం నలుమూలల నుండి మరియు విదేశాల నుండి కూడా లెక్కలేనన్ని మంది యాత్రికులను ఆకర్షిస్తుంది. శ్రీమందిరా నుండి గుండిచ మందిరం వరకు బడదండ వెంట మూడు వేర్వేరు రథాలపై జగన్నాథ్, లార్డ్ బాలభద్ర, దేవి సుభద్ర మరియు సుదర్శన చిత్రాలను గొప్ప ఊరేగింపుగా రథం తీసుకువస్తారు.ఈ పండుగ ఆషాఢ శుక్ల ద్వితీయ రోజు జరుగుతుంది. రథయాత్ర యొక్క అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, దేవతల రథాలు ప్రతి సంవత్సరం కొత్తగా నిర్మించబడతాయి. చెక్కతో సహా కొత్త పదార్థాలను నిర్మాణంలో ఉపయోగిస్తారు. అయినప్పటికీ, రథాల యొక్క నమూనా, నిర్మాణం, రూపకల్పన మరియు కొలతలు మారవు. ప్రతి రథం ముందు నాలుగు చెక్క గుర్రాలు జతచేయబడతాయి.

జగన్నాథ్ ప్రభువు యొక్క రథాన్ని మీరు దాని రంగు ద్వారా గుర్తించవచ్చు. జగన్నాథ్ రథంలో పసుపు మరియు ఎరుపు రంగు పందిరి ఉంది మరియు ఇది రథాలలో అతిపెద్దది. రథంలో 4 గుర్రాలు మరియు గుర్రాల రంగు తెలుపు. రథం యొక్క ఎత్తు 45 అడుగులు మరియు దీనికి 16 చక్రాలు ఉన్నాయి. ఇది సుదర్శన చక్ర చిహ్నాన్ని కూడా ప్రముఖంగా ప్రదర్శిస్తుంది. రథం యొక్క సంరక్షక దేవత గరుడ మరియు రథసారధిని దారుక అని పిలుస్తారు. రథంపై ఉన్న జెండాను త్రయిలోక్యమోహిని అంటారు. రథాన్ని లాగడానికి ఉపయోగించే తాడును శంకహచుడా అంటారు. జగన్నాథుడితో పాటు, రథంలో వరాహ, గోవర్ధన, క్రిష్ణ, నృసింహ, రామ, నారాయణ, త్రివిక్రమ, హనుమంతుడు, రుద్ర విగ్రహాలు కూడా ఉన్నాయి. రథం యొక్క ముఖాన్ని నంది ముఖ అని పిలుస్తారు మరియు ఆయుధాలు శంఖా & చక్రం.

లార్డ్ బాలభద్ర రథాన్ని మీరు దాని రంగు ద్వారా గుర్తించవచ్చు. బాలభద్ర రథంలో ఆకుపచ్చ మరియు ఎరుపు రంగు పందిరి ఉంది మరియు ఇది రథాలలో రెండవ అతిపెద్దది. రథంలో 4 గుర్రాలు మరియు గుర్రాల రంగు నలుపు. రథం యొక్క ఎత్తు 44 అడుగులు మరియు దీనికి 14 చక్రాలు ఉన్నాయి. రథం యొక్క సంరక్షక దేవత వాసుదేవ్ మరియు రథాన్ని మాతాలి అని పిలుస్తారు. రథం యొక్క గేట్ కీపర్లు నంద & సునంద. రథంపై ఉన్న జెండాను ఉన్నాని అంటారు. రథాన్ని లాగడానికి ఉపయోగించే తాడును బసుకి అంటారు. బాలభద్రతో పాటు, రథంలో గణేశుడు, కార్తికేయ, సర్వమంగళ, ప్రలాంబరి, హలయుధ, మృత్యుంజయ, నాటమ్వారా, ముక్తేశ్వర్ & శేషదేవ విగ్రహాలు కూడా ఉన్నాయి. రథం యొక్క ముఖాన్ని కేతు భద్ర అని పిలుస్తారు మరియు ఆయుధాలు హాలా & ముసాలా.

సుభద్ర యొక్క రథంలో నలుపు మరియు ఎరుపు రంగు పందిరి ఉంది మరియు ఇది రథాలలో అతిచిన్నది. రథంలో 4 గుర్రాలు ఉన్నాయి మరియు గుర్రాల రంగు ఎరుపు రంగులో ఉంటుంది. రథం యొక్క ఎత్తు 43 అడుగులు మరియు దీనికి 12 చక్రాలు ఉన్నాయి. రథం యొక్క సంరక్షక దేవత జయదుర్గ మరియు రథాన్ని అర్జునుడు అంటారు. రథంపై ఉన్న జెండాను నాడంబిక అంటారు. రథాన్ని లాగడానికి ఉపయోగించే తాడును స్వర్ణచూడ అంటారు. సుభద్రతో పాటు, రథంలో చండి, చాముండా, ఉగ్రతారా, వనదుర్గ, షులిదుర్గా, వరాహి, శ్యామా కాళి, మంగళ, మరియు బిమల విగ్రహాలు కూడా ఉన్నాయి. రథం యొక్క ముఖాన్ని భక్తి సుమేధ అని పిలుస్తారు మరియు ఆయుధాలు పద్మ & కల్హార్. ప్రతి సంవత్సరం 13,000 క్యూబిక్ అడుగుల కలపతో తయారు చేసిన మూడు రథాలను రథయాత్ర తరువాత కూల్చివేస్తారు. రథాల కలపను జగన్నాథ్ ఆలయ వంటగదిలో 'కోతా భోగా' వండడానికి ఉపయోగిస్తారు.



# సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్ గఢ్



## యదార్ధ సంఘటన

శిష్టకరణాల ఉపాధ్యాయురా లు కు జరిగిన యదార్ధ సంఘటన.

ఆ రోజుల్లో కరణాలే. బడిపంతుళ్ళు. నూరు సంవత్సరాల క్రితం బడి పంతులు కి 20 రూ. గ్రాంట్ దొరికేది. దాంతోనే వారి పోషణ. పల్లెల్లో. అక్కడక్కడ బడులు ఉండేవి. రోజు పిల్లల్ని పిలి హెవారు. రానివారిని పంతులు తీసుకురావడం పరిపాటి. పెళ్లిళ్లు కి ఉరిభోజనాలు ఉండేవి. పెళ్ళిళ్ళకి బడిపిల్లలు వచ్చేవారు కాదు. రాంకృష్ణమ్మ శిశికరణ పంతులు. సత్య, సేవ సదాచరి. బాగా చదువు చెప్పేవారు. ఊరంతా గౌరవిన్ హెది. ఒకరోజు ఇన్స్పెక్టర్ బడి తనిఖీలోఇద్దరు పిల్లలే ఉన్నారు. రిజిస్టర్ లో 27 మందు ఉన్నారు. ఈ రోజు ఉర్లో పెళ్లి ఎంత ప్రయత్నించినా పిల్లలు రాలేదు సర్ అని వినయముగా చెప్పారు. అయినా ఇన్స్పెక్టర్ వినకుండా రూ. 20 గ్రాంట్ సంవత్సరము పాటు నిలిపివేసే ఉత్తర్వులు జారీచేశారు. దానితో పంతులు కుటుంబం ఏడుపు మొఖ్ఖలతో పిచ్చి వాళ్లయ్యారు. మూడు రోజులు వంటలు లేవు. అక్కడ ఇన్స్పెక్టర్ కి ఒకే కొడుకు. ఆ రోజే ఆ కొడుకు కి తెలివి లేని జ్వరము. ఏమి చేసిన అయిదు రోజులు కూడా జ్వరం విపరీతం తగ్గలేదు. ఇప్పటి కాన్సర్ లాంటిదే ఆనాటి జ్వరాలు. ఇన్స్పెక్టర్ భార్య బహు ఉత్తమురాలు. సందేహం తో ఆరా తీయగా. రూ. 20 గ్రాంట్ ఆపివేసిన విషయం తెలిసింది. మీరు సాధువు లాంటి వారికి కష్టాలు పాలు చేసినట్లుఅనిపిస్తుంది అంది. ఇప్పుడే వెళ్లి మళ్లీ తనిఖీ చెయ్యండి అని బ్రతిమలాడుకుంది. వెంటనే ఇన్స్పెక్టర్ బడికి వెళ్లి చూస్తే 25 మంది పిల్లలు ఘొల్లు, ఘొల్లున చదువుకుంటున్నారు. పంతులు దృష్టి ఆ పిల్లలందే. వెంటనే గ్రాంట్ దొరికే ఉత్తర్వులు జారీ చేసి మీరు ఉత్తమ బడిపంతులు అని అభినందించి వెళ్లిపోయారు ఆ ఇన్స్పెక్టర్. అక్కడికి 5 గంటలు లోనే ఇన్స్పెక్టర్ కొడుకు జ్వరం తగ్గుముఖం పట్టింది. మరునాడు ఉదయాన్నే ఆడుకోవడం, తినడంము మొదలు పెట్టేసాడు ఆ బాలుడు. ఆ రోజే భార్య ఇన్స్పెక్టర్ కి సలహా ఇస్తూ ఇలా అంది. ఒకరి ఉసురు, ఒకరి ఉసురు నైట్రోజన్ గాస్ లాగా భయంకర మైనది. నైట్రోజన్ గాస్ లాగా అపాయకరము. అంది. తెలిసింది కదా ఇకనుంచి దినచర్యం మొదలుపెట్టే ముందు దీన్ని స్మరించుకోండి.

కానీ. ఈ రోజుల్లో ఎక్కడ చూసినా ఉసురు పోసుకోవడమే కనిపిస్తుంది.

మీ అందరికి నా ఆత్మీయ అభినందనలు.

*మీ కొండవలస శ్రీనివాసరావు. రాయపూర్.*

## ఉర్లం కపిలేశ్వర నందగిరి స్వామి

ఉర్లం కపిలేశ్వర స్వామి రాయ్ పూర్ లో జన్మించి, అక్కడే పట్టభద్రులయ్యారు. ఆయనకు త్రిపురలో బాలా త్రిపుర సుందరి పీఠం ఉంది, మరియు గుంటూరు జిల్లా చందోలులో మరొక పీఠం ఉంది.

ఆయన బగలముఖి యాగాన్ని యూ ట్యూబ్ లో చూడవచ్చు, హిందూ ధర్మ ప్రచారం కోసం పాదయాత్ర చేసి, ప్రముఖ వ్యక్తుల చేత సన్మానాలకు హాజరవుతారు. ఫోన్-8787813144.

*సంకలనం: కొండవలస శ్రీనివాస రావు, రాయ్ పూర్*









# సౌభ్రాతృత్వ పుట —పశ్చిమ బెంగాల్

## సామూహిక ఉపనయనాల ప్రణాళిక

శిష్టకరణ అసోసియేషన్. ఖరగ్ పూర్ శుభ దినం 22/08/2021 ఉదయం 8:00 గంటలకు బాలాజీ టెంపుల్ కాంప్లెక్స్ మలంచా రోడ్, ఖరగ్ పూర్ లో నిర్వహించబడుతుంది. మన సమాజంలో ఈ రకమైన తంతు నిర్వహించడం మొదటిసారి.

లేఖ తరపున వారికి అభినందనలు మరియు శుభాకాంక్షలు.



# సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## విజ్ఞాన వేదిక, సాహిత్య వేదిక-కొంగ్రొత్త ఒరవడి

శిష్టాకరణం కుటుంబ సభ్యుల అనుభవజ్ఞులైన పూల్ నిర్వహించిన 2021 జూలై 2 నుండి AIPSKA VIGYANA VEDIKA (జనరల్ నాలెడ్జ్) అనే వేదికను రూపొందించింది. కింది బృందం సమూహం యొక్క రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.

ఆర్గనైజింగ్ టీమ్

1. శ్రీమతి రాజేశ్వరి పాత్రో
2. శ్రీ బి. శశాంక్
3. శ్రీమతి బి. రష్మి
4. శ్రీ బి. గోవింద్ పట్నాయక్
5. శ్రీమతి. వై. వి. లాతా
6. శ్రీమతి. చందన ప్రియ

ఆసక్తిగల పిల్లలు మరియు వారి కుటుంబ సభ్యులు దాని రోజువారీ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చు. శ్రీమతితో వారి పేర్లు, వయస్సు, స్థానం మరియు వాట్సాప్ నంబర్ నమోదు చేసుకోవాలని వారు అభ్యర్థించారు. రాజేశ్వరి పాత్రో (9009063703) లేదా శ్రీ బి. షాశంక్ (9662505690).

సాహిత్య ప్రేమికులను, వర్ధమాన కవులను, కవిత్వాన్ని, కథా రచయితలను తెలుగు మరియు హిందీ భాషలలో ప్రోత్సహించడానికి ఒక సాహిత్య సమూహమైన ఈ రోజు 2021 జూలై 021 న AIPSKA ఒక ప్రత్యేక సమూహమైన SAHITYA VEDIKA ను తెరిచినట్లు మా సిస్టాకరనా సభ్యులందరికీ తెలియజేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. మా పాల్గొనేవారిని ప్రోత్సహించడానికి మరియు బృందం నిర్వచించిన ఆవర్తన ప్రకారం సర్టిఫికెట్లు / బహుమతులతో గుర్తించడానికి రోజువారీగా విభిన్న సాహిత్య కార్యకలాపాలు, కథలు, క్విజ్ పోటీలు, కవి సమ్మేలన్లు మొదలైన వాటితో సమూహాన్ని కొనసాగించడానికి సాహిత్య వేదికా కట్టుబడి ఉంది. ఈ GROUP లోని అన్ని కార్యక్రమాలు నిపుణుల బృందం మార్గదర్శకత్వంలో నిర్వహించబడతాయి. మా ప్రోగ్రామ్‌లలో ఇంతవరకు ఎంట్రీ ఫీజు లేదు.

ఏకైక షరతు ఏమిటంటే, దరఖాస్తుదారు తప్పనిసరిగా SISTAKARANAM సంఘానికి చెందినవాడ ఈ సమూహంలో సభ్యునిగా చేరడానికి "దరఖాస్తు ఫారం" లైన్‌లో త్వరలో అనుసరిస్తుంది

సాహిత్య వేదికా బృందం

1) శ్రీమతి. మంత్రి సంధ్యరాజ్
2) "పక్కి రాగ చంద్రికా
3) "జగ్గమహంతి విజయకుమారి
4) "డాష్మంతరావు అనురాధ
5) శ్రీ బిహారా శశాంక్
6) శ్రీమతి బెహారా అశ్విని సందీప్ పట్నాయక్

ఇంట్లో ఉండండి సురక్షితంగా ఉండండి

గౌరవంతో,

*హరి మోహన్ పాత్రో*
*ప్రధాన కార్యదర్శి*
*AIPSKA*

AIPSKA కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళిక లు విజయవతము కావాలని "లేఖ"అభిలాషిస్తుంది.

## "శిష్ట వెలుగు" 2 వ సంచిక విడుదల

AIPSKA యొక్క వార్తాపత్రిక యొక్క రెండవ ఎడిషన్, "శిష్ట వెలుగు" 'ది వాయిస్ ఆఫ్ శిష్టకరణం' 2021 జూలై 22 న విడుదలైంది.

స్టేట్ న్యూస్ క్రింద నాలుగు రాష్ట్రాలకు పైగా కార్యకలాపాలు జరిగాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి, 'శిష్టకరణం కళావేదికా' అనే కార్యక్రమం జరిగింది. రాయ్‌పూర్‌కు చెందిన డాక్టర్ అరుణ్ పట్నాయక్‌తో ఇంటర్వ్యూ మరియు విద్యా పర్యటన 'శిష్ట విద్వానా విచార వేదికా' ఛత్తీస్‌ఘడ అధ్యాయం నుండి ప్రదర్శించబడ్డాయి. మహారాష్ట్ర రాష్ట్రం నుండి, నాగ్పూర్ సిస్టా కర్ణ అసోసియేషన్ కార్యక్రమం మరియు వేడుకలు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో నిర్వహించిన ఒక ఆసక్తికరమైన కార్యక్రమం "మన సమాజమ్ లో ఓకా రోజు". తమిళనాడు రాష్ట్రమైన చెన్నైలో వారు ఇటీవల ప్రజలను కలిపే మొదటి జూమ్ సమావేశం నిర్వహించారు. వర్చువల్ ఈవెంట్స్ వర్గంలో, ఇది దాని రెండు సంఘటనలను కవర్ చేసింది, "జీవనా తరంగాలు" మరియు "ఉమెన్స్ డే". ఈ వార్తాలేఖలో డాక్టర్ రఘుపత్రుని భీమా రావు లోతైన పరిశోధనలతో కూడిన వివరణాత్మక నివేదిక ఉంది. "సిస్టాకరనం లేడీస్ ఆన్ ది డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా" అనే శీర్షికపై ఈ వ్యాసం ఆడపిల్లల తల్లిదండ్రులకు అంకితం చేయబడింది. ఒక కథ, "ప్రతి రోజు పాండుగ" శ్రీమతి సంధ్య రాజ్ ప్రచురించారు. "లైబ్రరీ ఈజ్ ది ట్రెజర్ ఆఫ్ నాలెడ్జ్" పై ఒక వ్యాసం డాక్టర్ దబ్బీరు గోవింద రావు ఇచ్చారు.



Sista Velugu

"The Voice of Sistakaranams"

శిష్ట వెలుగు (శిష్ట కరణాల స్వరం)

Quarterly Bilingual Newsletter of All India Pravasandhra Sista Karana Association

In House Circulation with Sistakaranam Community only

ALL INDIA PRAVASANDRA SISTAKARANA ASSOCIATION

Vadada Umamaheshwar Rao

AIPSKA released its maiden News Letter on 1st day of January, 2021. We had to release our second edition on the 01st day of April, 2021 but in spite of our best efforts, we could not be able to release the second issue due to formidable pandemic situation.The second was proved to be draconian during March, 2021, May,2021 and June, 2021. Almost in every house in Chattisgarh and Maharashtra there were two to three Corona positive cases. Lot of our kith and kins lost their ives during this second wave of pandemic. We have completely detached ourselves from social life and contacts. Hands used to be shaken to open WhatsApp or lift early morning ringing mobiles and Land phones with the fear that some bad news might be waiting for us. We organised "Sankranti Sandadlu" online programme in January, 2021 and we had to

LET US GET BACK TO BASICS

Sri. B. Ramesh Ch. Patnaik,
President, AIPSKA.

# సౌభ్రాతృత్వ పుట —యువ సేన

## శ్రీధర్ కు మనం ఎక్స్ లెన్స్ అవార్డ్

జులై 10 వ తేదీ, శనివారం నాడు తిరుపతి, జీవకోన, విశ్వం విద్యాసంస్థల ప్రాంగణంలో ఉగాది మరియు శ్రీరామ నవమి పర్వదినాల ఉత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ గుర్తింపు పొందిన సేవా సంస్థ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పర్యవేక్షణలో మన సంస్కృతి కళా సంస్థ ద్వారా మరియు అవిలాల శ్రీదర్ చేయు సేవ కార్యక్రమాలను గుర్తించి "మనం ఎక్స్ లెన్స్ అవార్డ్ – 2021" బహుమతి ప్రదానం జరిగింది. ఈకార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా విశ్రాంత ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీ కణకాల రత్నయ్య గారు, విశ్వం విద్యాసంస్థల అధినేత శ్రీ ఎన్ విశ్వనాథరెడ్డి గారు, నారాయణస్వామి గారు, వే ఫౌండేషన్ అధ్యక్షులు పైడి అంకయ్య, మన సంస్కృతి కళా సంస్థ కార్యదర్శి రెడ్డప్ప మరియు మనం గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి, హైకోర్టు సూపరెన్టెంట్ అంజనీకుమారీ గారు, బ్రహ్మానందచారి పాల్గొని. ఆయనను సత్కరించి మొమెంటోలను అందించారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులతో. కోలాటాలతో చైతన్య వంతమైన పాటలతో కవితలతో, కళాబృందాలతో. ఈ కార్యక్రమం నయనానందకరంగా జరిగింది. మనం ఫౌండేషన్ అధ్యక్షులు, లాయర్ డా. చక్రవర్తి అధ్యక్షతన ఏర్పాటుచేయబడిన ఈ కార్యక్రమంలో. జన విజ్ఞానవేదిక తరిమెల్ల రాజు, జై భీమ్ యువజన సేవా సంస్థ సభ్యులు జి. నాగబాబు. మనం ఫౌండేషన్ ప్రకాశంజిల్లా అధ్యక్షులు రమేష్ వంగెవరపు మరియు మనం ఫౌండేషన్ ఆయా రాష్ట్ర జిల్లా శాఖల బాధ్యులు మనం శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ పురస్కారం తో తనకు భాధ్యత పెరిగిందని ఇంకా రెట్టింపు ఉత్సాహం తో సేవ కార్యక్రమాలతో ముందుంటానని అవిలాల శ్రీదర్ గారు తెలియజేశారు.





### బాధ్యతాయుతమైన స్థానం

అంతర్జాతీయ గుర్తింపు పొందినా "మనం" ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ ప్రోగ్రామ్స్ విభాగానికి చైర్మన్ గా శ్రీ అవిలాల శ్రీధర్ గారు నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ నందు అంతరించిపోతున్న కళలను, మళ్ళీ తిరిగి వాటికి పూర్వవైభవం తెస్తూ, మన భారతీయ సంస్కృతి ని రాబోయే యువతరానికి సైతం గుర్తుండేలా వారు కళల పట్ల ఎక్కువ మక్కువతో ముందడుగు వేసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, కళలు అంతరించపోకుండా ఆట, పాట, కోలాటం, మొదలైన వాటిని ప్రోత్సహించడం, మారుమూల పల్లె గ్రామాల్లోను పర్యటించి అక్కడ ఉన్నటువంటి కళాకారులను అభినందిస్తూ వారికి Manam ఫౌండేషన్ వనరుల ఆర్థిక దృష్ట్యా దాతల సహాయ సహకారాలతో పేద కళాకారులకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ, కళాకారులకు ప్రతివిషయంలోను విశ్వసనీయతతో మంచి మెరుగైన సేవలను అందించడానికి గాను Manam ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కల్చరల్ ప్రోగ్రామ్స్ విభాగానికి చైర్మన్ గా శ్రీ అవిలాల. శ్రీధర్ గారిని నియమించారు,




వీరు సమాజ సేవ పట్ల మంచి సహృదయం కలిగి ఎంతో మందికి సేవలు అందిస్తున్న వీరిని గుర్తించి ఈ యొక్క బాధ్యతలును అప్పగిస్తూ Manam ఫౌండేషన్ ఫౌండర్ & జాతీయ చైర్మన్ కె. చక్రవర్తి, అడ్వకేట్ మరియు మనం ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు, గౌరవసలహాదారులు, కమిటీ సభ్యులు నిర్ణయం మేరకు 20 - 07 - 2021 వ తేదీ ఉత్తర్వులు జారీచేస్తున్నారు.

# సౌభ్రాతృత్వ పుట —శిష్టకరణం యువత

## "ఐక్య వేదిక బృందానికి అభినందనలు"

సమాజంలో ఎంతో ఉన్నతంగా గౌరవంగా జీవించినటువంటి శిష్టకరణం కులానికి చెందిన ఎందరో పెద్దలు.... మన సంఘానికి మంచి పేరును తీసుకురావటానికి ప్రయత్నించారు. ఎందరో గ్రంథాలు రాశారు, వార్తా పత్రికలో ప్రచురించారు, మన కులం గురించి.

అయితే తరాలు మారుతున్న కొద్దీ కులాల మధ్య అంతరాలు పెరుగుతున్నకొద్దీ... మనం అగ్రవర్ణం నుంచి అనగారిన వర్గంగా మారిపోయాము.

ప్రస్తుతం ఆధునిక భావాలు సంతరించుకున్న శిష్టకరణం మేధావులు, యువత ముందుకు వచ్చి మన కులాన్ని, మన మేధస్సుని, మన మానవ వనరుల విలువలన్నీ.. ప్రపంచానికి తెలియజెప్పే ఒక గొప్ప ప్రయత్నానికి శ్రీకారం చుట్టిన ఐక్య వేదిక బృంద సభ్యులకు యువతరానికి ప్రతినిధులైన యువత బృందం హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తుంది.

ఎక్కడో ఓ మారుమూల గ్రామంలో మట్టిలో మాణిక్యం లాగా ఉన్న మన కుల ఆణిముత్యాలను, వారు చేస్తున్న సేవలను.. ప్రపంచానికి తెలియజేసే ఒక మహోన్నత కార్యక్రమం "డిజిటల్ లేఖ".

ఈ కార్యక్రమం ఏదో మూడునాళ్ళ ముచ్చటగా ఒకటి రెండు సంపుటుల తో అంతర్ధానమైపోతుంది అనుకున్న వాళ్ళకి.. అప్రతిహతంగా, నిర్విఘ్నంగా ప్రతి నెల ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి లేఖను తీర్చిదిద్దుతున్న బృందంలోని ప్రతి సభ్యునికి శిరసు వంచి నమస్కరిస్తున్నాము.

హనుమంతునికి ఆయనలో ఉన్న శక్తి ఆయనకే తెలీదు.

అలాగే మనలో ఉన్న శక్తి మనకి తెలియదు.

కానీ మనలోని శక్తిని, నైపుణ్యాలను, కళలను... భుజం తట్టి మేల్కొల్పి అక్షర రూపంలో ఒక ఆకృతి తీసుకొచ్చి ప్రపంచానికి చాటి చెబుతున్నారు... లేఖ ద్వారా అటువంటి బృహత్కార్యానికి నడుం బిగించిన లేఖ బృందానికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలము.. అందుకే అక్షర రూపంలో వారిని అభినందిస్తూ మీరు మరిన్ని.. కులానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ..

శత వసంతాలు పూర్తి చేసుకోవాలని ఆశిస్తూ

శిష్టకరణం యువత అధ్యక్షులుగా నేను, వేణుం వీరబాబు గారు, బెహరా రాజేష్ కుమార్, ఉరిటి సిద్ధార్థ పట్నాయక్, మా గౌరవ అధ్యక్షులు సదాశివుని రమా శంకర్ గారు, మా గౌరవ న్యాయసలహాదారు మానాపురం పట్నాయక్ గారు మిమ్మల్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నాము.

*ఇట్లు*

*మానాపురం సురేష్ కుమార్*

*శిష్టకరణం యువత బృందం*

# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## దత్తపది, నస్త్యాక్షరి - సరికొత్త ప్రక్రియ

దత్తపది, నస్త్యాక్షరి కార్యక్రమంలో ప్రతి వారం 45-55 మంది గౌరవ స్నేహితులు ఉత్సాహంగా ఉల్లాసంగా మన సభ్యులు పాల్గొన్నారు. తెలుగు బాషాపరిమళం ఇంత ఆహ్లాదకరమైన వాతావరణం లో మనమందరం పాల్గొని విజయవంతమైన ఈ వేదిక నిరంతరం బాషా వెలుగులు తో ప్రసరిస్తూ! ఇలాగే సమయానుకూలంగా స్పందిస్తూ! మన కలం మన గళం మన సమాజానికి ప్రత్యక్ష పరోక్ష వేదికగా మనం పాల్గొనాలని కోరుతూ!


దత్తపది, నస్త్యాక్షరి కార్యక్రమం నిర్వహించిన శ్రీ కరకవలస గౌరిప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ!

*బలివాడ సత్యారావు*

*కలం స్నేహితులు కళావేదిక, అడ్మిన్ బృందం*

## చిత్రకవితలు





కలం స్నేహితులు వినూత్నము గా జులై నెల చిత్ర కవితలు వెలువరించారు.40—50 కలం స్నేహితులు నియమావళి ప్రకారం ప్రతి బుధవారం తమ,తమ భావుకత ను ,ఆర్తతను కవితారూపములో హృదయాలకు హత్తుకొనేట్లు వెలువరించారు.ఇందులో ముఖ్యముగా గొప్ప అర్థాలను కల చిత్రాలను ఎంచుకున్న శ్రీ కరకవలస గౌరీప్రసాద్ గారు,అడ్మిన్స్ లకు అభినందనలు

మొదటి చిత్రం 07/07/21 పల్లె వాతావరణం ప్రతిబింబం,14/07/21 నాడు ఒక వృద్ధుడు,శునకం కు ఆహారం ఇస్తున్న చిత్రం,21/07/21 రోజున గడియారం లోపల పుస్తక పేజీలు ,28/07/21 అతి గొప్ప చిత్రం పసివాడు కాషాయా దుస్తుల తో భగవద్గీత పఠించే తీరు అద్భుతం.

ఇలాగే కలం స్నేహితులు చిత్ర కవితలు అప్రహతీతము గా సాగిపోవాలాని లేఖ ఆకాంక్షిస్తుంది.

*- జె .వి .చంద్రబాబు*





## మన సామాజికవర్గం

మన సామాజికవర్గం
కవితల పల్లకిలో
ఊరేగే కరణమా!
మన ఆయువు
అక్షరమే కదా!
మన పూర్వపు
వృత్తి దర్మం
విడపోని బంధం
అక్షర అనుబంధం
సరస్వతి కుటుంబం
మనదే అన్నారు
సమాజ పౌరులు
పవిత్ర శిష్టకరణం
సభ్య సమాజం లో
గుర్తింపు పొందగ
నా సామాజిక వర్గం
నలుమూలల
ఫరిడ విల్లాలని
కోరుతూ!

*బలివాడ సత్యారావు*

*శ్రీకాకుళం*

కలం గ్రూపులో కొత్తగా ప్రక్రియలతో కవితలు నిర్వహించారు... శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారి ప్రభా కిరణాలు ప్రతి రోజు తిరుగులేకుండా దూసుకుపోతూ 453 రోజులు పూర్తిచేసుకున్నాయి

ఆడ్మిన్స్ అందరూ ఒక నియమావాలి ప్రకారం రోజుకో అంశంతో సరికొత్తగా నిర్వహిస్తూ.. ప్రతి సోమవారం వారం గ్రూప్కి సెలవు ప్రకటించారు

## ఎలుగెత్తి చాటరా

ఎలుగెత్తి చాటరా
ఎలుగెత్తి చాటరా
నీ జాతి శ్రేష్ఠమనీ.
నీ కులం శిష్ట కరణ మనీ.

ఎలుగెత్తి చాటరా
నీ కలం జాతి సౌరభమనీ.
నీ స్వరం సమాజ శ్రేయమనీ.

ఎలుగెత్తి చాటరా
నీ మేధ పాదరసమనీ.
నీ గాథ పౌర శ్రేష్టమనీ.

ఎలుగెత్తి పిలవరా
జాతి గౌరవం నిలప.
చేతుల అన్నీ కలుప.

ఎలుగెత్తి పిలవరా
వారసత్వం నిలుప.
పూర్వ సత్యం సలుప.

గొంతెత్తి చెప్పరా.
ఉత్తరాంధ్ర కీర్తి
ఉత్కళమునకే స్ఫూర్తియని.
ఉత్తుంగ తరంగం
శిష్ట మేధ దీప్తియని.

గొంతెత్తి చెప్పరా.
గజపతుల ధ్వజ పతుల మన్ననలు
అందుకున్న వారే మన శిష్ట కరణాలు.

మనసార పాడరా.
గంగిగోవు పాలు మన మనీ
గరిటెడైన చాలనీ.

దేవున్ని వేడరా.
గత వైభవం ఇమ్మనీ.
చాలీ చాలని బతుకులు ఇక చాలనీ..

*పక్కి ఢిల్లీ శంకర్ పట్నాయక్*

## 1 ఆగస్టు -2021 స్నేహితుల దినోత్సవం



జీవితంలో డబ్బు ఎంతైనా సంపాదించవచ్చు. డబ్బుతో ఏదైనా కొనవచ్చు కానీ డబ్బుతో కొనలేనివి కొన్ని ఉన్నాయి. అవి ఏంటంటే కాలం, ప్రేమ, సంతోషం, స్నేహితులు, నమ్మకం, అనుబంధాలు. వీటిని కోల్పోతే మళ్ళీ సంపాదించడం చాలా కష్టం. పనిలో ప్రతిసారి సంతోషం లభించకపోవచ్చు కానీ పని అన్నదే లేకపోతే అసలు సంతోషం అన్నదే ఉండదు. అక్షరానికి అందం వ్రాసే చేతిలో ఉంటుంది, ప్రేమకి అందం చూపించే మనసులో ఉంటుంది చేసే పనికి అందం కష్టపడే విధానంలో ఉంటుంది. అదృష్టం అంటే అందం ఐశ్వర్యం వున్నవాళ్లు మన జీవితంలోకి రావడం కాదు మనల్ని అర్థం చేసుకొనే మనసున్నవాళ్లు రావడం నిజమైన అదృష్టం. అదృష్టం తొ దొరికిన ప్రేమ, పేద వారితో చేసిన స్నేహం ఎప్పటికి మోసం చెయ్యవు. కళ్ళకు నచ్చితే కొన్నాళ్లకు మర్చిపోతాము కానీ మనసుకు నచ్చితే జీవితాంతం మరచిపోలేము. మనలో నిగ్రహం ఎంత ఉందొ మన ప్రవర్తన చెబుతుంది, మనలో ఆవేశం ఎంత ఉందొ మన స్వభావం చెబుతుంది. మన కంటితో చూడనివి, మన చెవులుతో విననివి నమ్మొద్దు, ఇతరులతో పంచుకోవద్దు, ఎందుకంటే అసూయాపరులు చెప్పే అబద్ధాలవల్ల అనుబంధాలు చచ్చిపోతాయి. మనం సంపాదించుకోవలసింది వరదల్లో కొట్టుకుపోయే ఆస్తులు కాదు, సునామీ వచ్చినా తోడుండే స్నేహితులును. మంచి స్నేహం మంచి జీవితాన్ని ఇస్తుంది. ఇదే జీవిత సత్యం. సర్వే జనా సుఖినోభవంతు.

*డబ్బీరు.శ్రీకాంత్*

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సత్యప్రసాద్ |
| ఇంటిపేరు | భాసురి |
| తండ్రి పేరు | బి.వేణు గోపాలరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 28-Apr-1992 |
| నక్షత్రం | పూర్వాభాద్ర |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి HDFC. |
| పనిచేసే స్థలం | నిజామాబాద్, హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ; |

| | |
|---|---|
| పేరు | చంద్ర శేఖర్ |
| ఇంటిపేరు | మక్కువ |
| తండ్రి పేరు | ఎం.రవి శంకర్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 3-Dec-1988 |
| నక్షత్రం | హస్తా |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి అల్లా టెక్ సిమెంట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | విజయ్వాడ |
| విద్యార్హత | DIPLOMA |
| ప్రాధాన్యత | ఫెయిర్, ఏదైనా డిగ్రీ, పాన్ - ఇండియా |

| | |
|---|---|
| పేరు | వినయ్ భార్గవ్ |
| ఇంటిపేరు | గోడబ |
| తండ్రి పేరు | జి.రాజేశ్వరరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 1-Jan-1995 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి DELOITE. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | శ్రీకాకుళం, విజయనగరము, వైజాగ్, |

| | |
|---|---|
| పేరు | రాజేష్ |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | దివంగత |
| గోత్రం | కౌండిన్య |
| పుట్టిన తేది | 21-May-1982 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 9" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి జన బ్యాంకు |
| పనిచేసే స్థలం | బలంగీర్, ఒరిస్సా |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | అభిషేక్ |
| ఇంటిపేరు | మురహరి |
| తండ్రి పేరు | ఎం.రజని కృష్ణ |
| గోత్రం | కౌండిన్య |
| పుట్టిన తేది | 22-Jan-1993 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 6'2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి అప్లేడ్ విద్యా సంస్థ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | MS |
| ప్రాధాన్యత | B.TECH ; |

| | |
|---|---|
| పేరు | విజయ్ దామోదర్ |
| ఇంటిపేరు | బెహరా |
| తండ్రి పేరు | దివంగత బాల |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 20-Jun-1990 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5' 4" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి ప్రపంచ టెక్ VGS. |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, సఖ్యమైన కుటుంబం |

| | |
|---|---|
| పేరు | గోపాల కృష్ణ |
| ఇంటిపేరు | బెహరా |
| తండ్రి పేరు | బి.సత్యనారాయణ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 18-Jan-1992 |
| నక్షత్రం | అనురాధ |
| ఎత్తు | 5' 1" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి S.V.S |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | సఖ్యమైన కుటుంబం, ఇంటర్మీడియట్ పైన |



| | |
|---|---|
| పేరు | వాణి ప్రత్యుష |
| ఇంటిపేరు | డబ్బీరు |
| తండ్రి పేరు | డి.నారాయణరావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 12-Jul-1996 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5' |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి అమెజోన్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | హరిక |
| ఇంటిపేరు | ముంగాండ |
| తండ్రి పేరు | ఎమ్.ఆదినారాయణ |
| గోత్రం | కశ్యప పుత్రోస్య |
| పుట్టిన తేది | 11-Aug-1997 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | CA PURSUING |
| ప్రాధాన్యత | ఏదైనా సిఎ లేదా సంబంధిత ఫీల్డ్ |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## బట్లంకి వెంకట్ రిషి



14 ఏళ్ల చి బట్లంకి వెంకట్ రిషి s/o భట్లంకి ప్రకాష్ హైదరాబాద్, అంతర్జాతీయ జూనియర్ U14 టెన్నిస్ ఆటగాడు. అతను బహుళ జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకున్నారు. అతను స్పెయిన్ వెళ్లి ఫ్రాన్సిస్ (నాదల్ కోచ్ లో ఒకడు) చేత శిక్షణ పొందాడు.

అతని సంక్షిప్త ప్రొఫైల్ మరియు విజయాలు.

- తెలంగాణ స్టేట్ టెన్నిస్ ఎక్సలెన్స్ అవార్డు 2019 యు14
- తెలంగాణ స్టేట్ టెన్నిస్ ఎక్సలెన్స్ అవార్డు 2019 యు12
- తెలంగాణ స్టేట్ టెన్నిస్ ఎక్సలెన్స్ అవార్డు 2018 యు12

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా

- 2018 U14 తెలంగాణ బంగారు పతక విజేత
- స్పెయిన్ లో U14 మాంటి టోర్నమెంట్ విజేత

అల్ ఇండియన్ టెన్నిస్ అసోసియేషన్ (ఎఐటిఎ) ఫలితాల సారాంశం

U12 కేటగిరీ

- జాతీయ స్థాయిలో 5వ ర్యాంక్
- జాతీయ స్థాయిలో వివిధ సిరీస్ లలో 6 టైటిల్స్ విజేత

U14 కేటగిరీ

- జాతీయ స్థాయిలో వివిధ సిరీస్ లలో 10 టైటిల్స్ విజేత
- జాతీయ స్థాయిలో 3 విభిన్న సిరీస్ లలో రన్నరప్
- ప్రస్తుత ఎఐటిఎ జాతీయ ర్యాంకింగ్ 7

U16 కేటగిరీ

- జాతీయ ఛాంపియన్ షిప్ సిరీస్ లో 3 టైటిల్స్ విజేత
- 1 జాతీయ ఛాంపియన్ షిప్ సిరీస్ లో రన్నరప్
- ప్రస్తుత ATA జాతీయ ర్యాంకింగ్ 103



## ప్రసార మాధ్యమంలో...



CITY SPORT

CHAMPIONS! Venkat Rishi Batlanki (left) and Pushti Ladda with Imran Mirza after winning the titles in the U-16 tournament at the Sania Mirza Academy

### Venkat, Pushti bag top honours

Venkat Rishi Batlanki and Pushti Ladda emerged champions in the AITA U-16 tournament at Sania Mirza tennis academy. In the finals on Friday, Venkat defeated Parth Malik 6-0, 6-4 and Pushti struggled past Rishitha Basi Reddy 6-7, 7-6, 6-1.

**Results (finals): Boys:** Venkat Rishi Batlanki bt Parth Malik 6-0, 6-4. **Girls:** Pushti Ladda bt Rishitha Basi Reddy 6-7(3-7), 7-6(7-4), 6-1.



CITY SPORT

### Suhitha, Senthil clinch titles in Asian tennis

Suhitha Maruri had an easy outing against Kundanasri Bandaru in the final of the Asian Ranking U-14 tennis tournament on Friday. Suhitha won 6-3, 6-3. However, she missed out on a double when she and Chahana Budhbhatti lost to Saumya Ronde and Chandni Srinivasan 6-3, 6-2 in the doubles final. In the boys' section, Rethin Pranav Senthil Kumar came from a set behind to pip Prajwal Tewari for the title. Senthil won 4-6, 6-4, 6-4.

All the winners at the Asian U-14 tennis tournament

... 29-run win over Best Western Ashoka in the HRATS inter-Hotel T20 cricket tournament. In another match, Taj Falaknuma scored a two-wicket win over Taj Krishna.

### Karan shines in Park Hyatt win

Karan's four for 28 helped Park Hyatt score a

### HCA U-23 women's selections

The U-23 selections for the state women's team will be held from 10 a.m. to 5.30 p.m. on Sunday (March 10) at the RGIC Stadium in Uppal. Interested players should report at the venue along with their original/bonafide Date of Birth certificate along with copies of the same.



1:46

tennis-planet.com/a

### Venkat R. Batlanki "Campeón"

Venkat R. Batlanki es el nuevo campeón infantil gold de la copa since 90 disputada el fin de semana Domingo 15 de Diciembre en el CT Can Via.

20/12/2019

Batlanki tuvo que ganar para meterse en la final a Pablo Lozano por 41 40, en la final se impuso a Damien Caldeira por 40 40.

Monty Tour



### Premier tennis players from state honoured



Telangana Today

### City's top tennis players honoured

## ప్రతిభాస్థలి

# డబ్బీరు నిహారిక

2015 సంవత్సరం నుండి క్లాసికల్ కుచిపుడి నర్తకిగా నటించినందుకు తూర్పు గోదావరి, రాజనగరానికి చెందిన శ్రీ డబ్బీరు జనకిరామ్ కుమార్తె చి డబ్బీరు నిహారికను అభినందిద్దాం.

1) ఆమెకు అన్నామచార్య పాద నృత్యంజలికి భారత్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ వచ్చింది.

2) ఓమ్ నామో వెంకటసేయ కుచిపుడి నృత్యంలో పాల్గొన్నందుకు ట్రెజర్ హంట్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ సర్టిఫికేట్ వచ్చింది.

3) ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ నుండి, అభినయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్ ముంబై నుండి ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ డిప్లొమాటిక్ (యుఎస్ఎ) నుండి, భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ నుండి, లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ మరియు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్.

4) దీనికి తోడు జాతీయ స్థాయిలో కూడా రెండుసార్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందుకుంది.

5) ఒక AP రాష్ట్ర స్థాయిలో ఆమె భారతీయ నాట్య ఉత్సవానికి 2019 లో భారతీయ నాట్యం నుండి సర్టిఫికెట్లు పొందారు, అనం కలకేంద్రం రాజమండ్రిలో, హరిహర సర్టిఫికేట్ నుండి, ఆంధ్ర బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి, నాట్యకాల మయూరి నుండి.

చిరంజీవి దబ్బీరు నిహారికా, క్లాసికల్ కుచిపుడి నర్తకి వచ్చింది 5) ఎపి రాష్ట్ర స్థాయిలో ఆమె భారతీయ నృత్య ఉత్సవానికి 2019 లో భారతీయ నాట్యం నుండి సర్టిఫికెట్లు పొందారు. సూర్యకళ మందిరం నుండి, సిల్పారామం నుండి, కాకినాడ, సద్గురు సన్నిధి నుండి, దంతు కళాక్షేత్రం నుండి 2018 లో నాన్ స్టాప్ డ్యాన్స్ ప్రోగ్రాం కోసం, సూర్య కళా మందిరం నరకాసుర నృత్యానికి కాకినాడ నుండి.

6) నాట్య రాయంచ అవార్డు, ఉగాది పురస్కారం అవార్డు, భారతీయ కళా అభినేత్రి సర్టిఫికేట్ మొదలైనవి పొందారు






# ప్రతిభాస్థలి


## బట్లంకి సుజాత

బట్లంకి సుజాత వైజాగ్, ఎ. పి నుండి VII వ 12 ఏళ్ల అమ్మాయి, ఆమె విశాఖపట్నంలో నివసిస్తున్న శ్రీ బట్లంకీ రమేష్ & శ్రీమతి అమృత దంపతుల రెండవ సంతానం. ఆమె శ్రీమతి మనవరాలు. మాతృ పక్షంలో శశికళ పట్నాయక్ & దివంగత శ్రీ హరి భాస్కర్ పట్నాయక్. పితృ పక్షంలో, ఆమె శ్రీ బట్లంకి ఎతిరాజులు మనవరాలు. ఆమెకు పదవ తరగతిలో సూర్య కిరణ్ అనే సోదరుడు ఉన్నారు. ఆమె విజ్ఞాన్ విద్యాలయం నుండి వచ్చింది, అక్కడ ఆమె కళ మరియు కళల యొక్క వివిధ విభాగాలలో అనేక బహుమతులు మరియు పతకాలు సాధించింది. పెయింటింగ్‌లో ఆమె ప్రత్యేకమైన వివరాలు నిజంగా ప్రశంసనీయం. ఆమె ఇతర ఆసక్తులు బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి (టోర్నమెంట్లలో పాల్గొన్నాయి), స్కేటింగ్ మరియు రంగోలిలో కనిపిస్తాయి. స్పష్టంగా, ఆమె అధ్యయనాలలో కూడా మంచిది. ఆమె ప్రశాంతమైన మరియు స్నేహపూర్వక స్వభావం, సామాజికంగా సహాయకారి మరియు ఇతరులకు దయగలది. 'లేఖా' తన విజయాలు, ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు పంచుకోవడం గర్వంగా ఉంది.




































# భువన కరణం

## బలివాడ కాంతారావు
## "నా ఉత్తమ రచన ఇంకా రాలేదు"

కీ. శే. బలివాడ కాంతారావు గారి 94 వ జయంతి సందర్భంగా వారి పేరుపై ఒక చక్కని వెబ్ సైటు ప్రారంభించడం జరిగింది. దీనిలో వారు రచించిన నవలలు, నాటకాలు మరియు కథల జాబితా పొందుపరచడం జరిగింది. ఇందులో వారి రచనలు ప్రచురితమైన పుస్తకాలు కూడా సమయానుకూలంగా పొందుపరచడం జరుగుతుంది. ఈ వెబ్ సైటుని వారి కుమారుడు, కుమార్తెలు మరియు బంధువుల సహకారంతో నిర్వహించబడుతోంది. ఈ వెబ్ సైటుని మీరు చూసి మీ అభిప్రాయాలు. సూచనలు తెలపగలరు.

94 వ జయంతి సందర్భంగా మన శిష్టకరణాలప్రముఖ రచయిత కీ. శే. బలివాడ కాంతారావు గారికి నివాళులర్పిస్తున్నాను.

వారు నాకు వరసకు పెదనాన్నగారవుతారు.

సదాశివుని లక్ష్మణరావు

ఈ బలివాడ కాంతారావు గొప్ప సాహితీకారుడు మరియు రచయిత 94 వ జయంతి. ఈ వెబ్సైట్ అతని జీవితానికి మరియు అతని వారసత్వానికి జీవించడానికి నివాళి.

"నా ఉత్తమ రచన ఇంకా రాలేదు. బలివాడ కాంతారావు (1927-2000)

*ఈ రచయిత మనిషి యొక్క ప్రాథమిక మంచితనాన్ని ఒక వ్యక్తిగత లక్ష్యంగా మాత్రమే కాకుండా, సమకాలీన సమాజంలోని సమస్యలను పరిష్కరించే సాధనంగా నొక్కిచెప్పార*

**"మంచితనం యొక్క సువాసనను వ్యాప్తి చేయడం", (వాకాటి పాండురంగ రావు, రచయిత మరియు విమర్శకుడు, ఆంధ్రప్రదేశ్ టైమ్స్, 29 జూన్, 1997)**

*తన అన్ని రచనలలో, బలివాడ తాను ఆచరించే వాటిని బోధిస్తాడు మరియు అతని వ్యక్తిగత లక్షణాలు, మర్యాద, దయ, క్రమశిక్షణ మరియు నిజాయితీ అతని అన్ని రచనలలో ప్రతిబింబిస్తాయి...*

*"రియలిస్టిక్ పనోరమాను ప్రదర్శించడం", ) చిత్రకావి ఆత్రేయ, తెలుగు రచయిత, ది హిందూ, 4 జూలై, 1997)*


*కాంతారావును నిరాశావాది, నిర్ణయాధికారి అని పిలుస్తారు మరియు హార్డీ వంటి పరిణామాత్మక మెలియరిస్ట్ లాగా... విచిత్రమైన, శ్రీకాకుళం మలుపుతో అతని భాష యొక్క వర్ణించలేని ప్రవాహం శోషక పచ్చదనాన్ని కలిగి ఉంది...*


**(రచయితల పేరు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, 28 జూలై, 1977)**

*కాంతా రావు కథలు వాటిలో అన్ని మానవ ప్రవర్తనలను కలిగి ఉంటాయి ఎందుకంటే అతని కాన్వాస్ విస్తృతంగా ఉంది. అతను తన పాత్రలు తమను తాము బహిర్గతం చేసి, తీర్పును పాఠకులకు వదిలివేస్తాడు.*

**"బలివాడ - వ్యక్తిత్వ విధానం, అప్పీల్ లో యూనివర్సల్", (డాక్టర్ జె. భాగ్యలక్ష్మి, డెక్కన్ హెరాల్డ్, న్యూ Delhi ిల్లీ, 22 మే, 1999).**

*సంకలనం ౾ జె. వి. చంద్రబాబు*








# భువన కరణం

## కుదమ తిరుమలరావు, కవి

గత ముప్పదేండ్లకు పైగా సాహిత్యంలో తనదైన శైలిలో కృషి చేస్తున్న రాజాం రచయితల వేదిక సభ్యులు కుదమ తిరుమలరావుకు ఘనమైన గుర్తింపు లభించింది.

ముంబై కేంద్రంగా ఎకె తెలుగు మీడియా సంస్థ వారు తిరుమలరావుకు సాహిత్యంలో చేస్తున్న కృషిని అభినందిస్తూ ఉత్తమ సేవా పురస్కారంగా ఆంధ్ర సాహిత్య రత్న బిరుదాంకిత పురస్కారం ప్రకటించారు. ఈ మేరకు ఎకె తెలుగు మీడియా వ్యవస్థాపక అధ్యక్షులు, సంపాదకులు ఐన కంటే అశోక్ తిరుమలరావుకు పురస్కార ప్రశంసాపత్రం పంపారు.

సామజిక బాధ్యతగా అన్ని అంశాలకూ తక్షణమే స్పందిస్తూ తన భావాలను విస్తృతపర్చేలా రచనలు చేయుట ద్వారా తిరుమలరావు తన విశిష్టతను చాటుకుంటూ ప్రముఖ సాహితీవేత్తగా ఎదిగారు. ఇటీవల విశాఖ ఉక్కు కవన వేదికపై తన స్వీయగీతం వినిపించారు. కోవిడ్ మహమ్మారి పట్ల తగు జాగ్రత్తలను తన కవితలు పాటల ద్వారా సామాజిక చైతన్యం గావిస్తున్నారు.

తిరుమలరావు గతంలో బెంగుళూరు వేదికపై తెలుగుతేజం, ప్రొద్దుటూరు వేదికపై తెలుగు దీప్తి, చెన్నై వేదికపై ప్రపంచ తెలుగు సమాఖ్య పురస్కారం, శ్రీకాకుళం వేదికపై తెలుగు భాషాభిమాని బహుమతి, హైదరాబాద్ వేదికపై సహస్ర కవిమిత్ర బిరుదాంకిత పురస్కారం, విజయనగరం ఉత్సవాల బహుమతి, అంతర్వేది, అనంతపురం, ఒంగోలు, శ్రీకాళహస్తి తదితర వేదికలపై ప్రపంచ రికార్డ్ కవిసమ్మేళన పురస్కార సత్కారాలు మున్నగునవి పొందియున్నారు. కరీంనగర్ కవితా సమ్మేళనాన డ్రగ్స్ రహిత సమాజం కవిత వినిపించిన తిరుమలరావు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు పొందారు.

రాష్ట్ర ప్రభుత్వంచే సిక్కోలు సంబరాలు, జన్మభూమి, ఉగాది, అక్షరక్రాంతి, ఆశ, అమరావతి, గోదావరి కృష్ణా పుష్కర పురస్కారాలతో పాటు, పలు పోటీలలో కవితల, సుభాషితాల, స్వీయగీతాల, వ్యాసరచనల, కథల పోటీలలో వందకు పైగా విజేతగా నిలిచారు తిరుమలరావు. అంతర్జాతీయ స్థాయి తానా పోటీలలో తన పర్యావరణ హమ్ ఫర్ నేచర్ స్వీయగీతంతో విజేతగా నిలిచి, ప్రపంచ స్థాయి బహుమతిని పొందియున్నారు.

వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన తిరుమలరావు విద్యార్థుల చదువుల స్థాయి పెంచేలా జ్యోతి, అక్షరం, బడి, బోధన, ఆటపాటమాట, శిష్యాభిషేకం, మంచిమాట, బాలమిత్ర, గురుబ్రహ్మ, నేటిసూక్తి, తదితర పుస్తకాలను రచించారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి సంకలనాలలో తిరుమలరావు కవితలు స్థానం పొందడంతో ప్రచురణకు ఎంపికైనవి.

నీహారిక అనే గొలుసుకట్టు నవలనందు పదమూడవ భాగాన్ని రచించిన తిరుమలరావును హైదరాబాదు రవీంద్రభారతిలో నవలా కమిటీ వారు సన్మానించారు.

తనకు ఆంధ్ర సాహిత్య రత్న పురస్కారానికి ఎంపిక చేసిన ముంబై ఎకె తెలుగు మీడియా అధినేత కంటే అశోక్ కు తిరుమలరావు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పురస్కారం మరిన్ని బాధ్యతలకు ప్రోత్సాహమని అన్నారు.


విజయనగరం గురజాడ గృహం నుండి, శ్రీకాకుళం కథానిలయం వరకూ కథకోసం కాలినడక కార్యక్రమాన వంద కిలోమీటర్లు నడచిన తిరుమలరావు, పెనుగంచిప్రోలు మునియేటి రచయితల సంఘం నుండి కారామాస్టర్ కవన జ్ఞాపిక పొందారు.

తిరుమలరావుకు అత్యున్నతమైన సాహితీరత్న పురస్కారం లభించుట పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

తెలంగాణాలో జరుగుతున్న పి వి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటూ వరుసగా పి వి పురస్కారాలు పొందుతున్న కుదమ తిరుమలరావును రాజాం నియోజకవర్గ శాసన సభ్యులు కంబాల జోగులు అభినందించి సత్కరించారు.

కవిత యొక్క అల్లిక, భావ సౌందర్యం సామాజిక స్పృహ సృజనాత్మక విలువలను కలిగియుండాలని సాహిత్య రత్న పురస్కార గ్రహీత, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు అన్నారు.

తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షులు పక్కి రవి శేఖర్ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఒడిషా, దుబాయ్ ల నుండీ పాల్గొనిన కవులతో జరిగిన జూమ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.



గోల్కొండ సాహితీ సంస్థ సలహాదారులు గంటా మనోహర్ రెడ్డి, ఎస్వీ ఫౌండేషన్ ఛైర్మన్ మోటూరి నారాయణరావు, ప్రముఖ సాహితీ వేత్తలు కిలపర్తి దాలినాయుడు, డా. బులుసు సత్యనారాయణలతో పాటు నూట ఏభై మంది రచయితలతో కవిత్వంతో కాసేపు కార్యక్రమంలో తిరుమలరావు కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఆద్యంతం రసవత్తరంగా సాగిన ఈ కార్యక్రమంలో కవిత్వానికి గల సొబగు, ఆవశ్యకతలు ఆవిష్కృతమైనట్లు తిరుమలరావు తెలిపారు.

యువతకున్న బాధ్యతలను తెల్పుతూ ఆలపించిన తిరుమలరావు పాట సభికులను రంజింపజేయడంతో నిర్వాహకులు ప్రశంసాపత్రం పంపారు.

తిరుమలరావు పాల్గొని, ప్రతిభను చాటి ప్రశంసాపత్రం సాధించుట పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేసారు.



# మన సాంప్రదాయ సంపద

## శక్తితత్వం



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

హఠ అంటే 'హా' (సూర్యుడు) మరియు 'ఠ ' (చంద్రుడు). హఠ యోగాలో రహస్యం సూర్యశక్తిని మరియు చంద్ర శక్తిని సమతుల్యం చేయుట. వాటిని ఇద మరియు పింగళ అని కూడా అంటారు. తాంత్రిక సంప్రదాయాలు సంధ్యభాషను ఉపయోగిస్తాయి. ఇందులో సూక్ష్మ శరీరం యొక్క ఇద మరియు పింగళ నాడిలను సూర్యుడు మరియు చంద్రులగ పేర్కొంటారు. ఈ వాంగ్మూలమున తదుపరి శీర్షికలతో వివరించబడును. అయితే గమనించవలసిన విషయం ఏమిటంటే హఠా యోగాలో సాధకులు రాణించినట్లు అయితే అతను లేదా ఆమె సిద్ధిలు మరియు శక్తులను పొందుతారు. అయితే ప్రధాన లక్ష్యం ఈ అతీత శక్తులను సాధించడం కాదు, కానీ విముక్తిని చేరుకోవడం. గ్రంథాలను చదవడం మరియు యమ, నియామాను అనుసరించడం లోపలికి చూసే (ఈశ్వరప్రానిధన) క్రమశిక్షణను సృష్టించేలా చేస్తుంది.

విశ్వంలోని సర్వ సృష్టికి విత్తనమైన ఆదిమ శక్తి సొంత సూక్ష్మ శరీరంతో దాగి ఉంటుంది. ఈ శక్తిని గమనించగలిగేలా యోగా ఒకరిని సుసంపన్నం చేస్తుంది మరియు ఈ శక్తిని ఉపయోగించగలిగే ఆస్కారమును చేకూర్చుతుంది. తాంత్రిక సంప్రదాయాలలో అతీత శక్తులు సాధారణం. వాటి జ్ఞానం గురు పరంపరలో రహస్యంగా ఇవ్వబడుతుంది. అయితే ఆధునిక ప్రపంచంలో, ఇవి బహిరంగంగా చర్చించబడుతున్నాయి మరియు అభ్యాసకులు వీటిపై అంతర్దృష్టిని పొందుతున్నారు. ఈ ప్రాచీన సంప్రదాయాలను శక్తిపాత్ అంటారు. కౌల, శ్రీవిద్య, కుండలిని యోగ ఈ సంప్రదాయాలలో కొన్ని. ఈ సంప్రదాయములో వారు తల్లి పార్వతిని శక్తిగా ప్రాథమిక దేవతగా ఆరాధిస్తారు. ఆమెను పరశక్తి అంటారు. బౌద్ధ తాంత్రిక సంప్రదాయాలు కూడా ఈ పద్ధతులను అనుసరిస్తాయి. ఆధునిక ప్రపంచంలో సాధకులు ఈ సంప్రదాయాల అభ్యాసకులు కోసం వెతుక్కొంటూ ఈ సంప్రదాయాలలో సరిఅయిన గురువును కనుగొనగలిగి వారి ద్వారా సాధన ప్రారంభించగలుగుతారు.

సాధకులు ప్రాణాయామం ద్వారా ఇద మరియు పింగళ నాడిలలోని శక్తిని సమతుల్యం చేయగలరు, మనస్సును ప్రశాంతపరచుకోగలరు, బుద్ధిని పదును పెట్టగలరు, మరియు అంతర్ముఖయాణమును కొనసాగించగలరు. సరైన పరిస్థితులలో ఈ ప్రక్రియ కుండలిని అని పిలువబడే ఆదిమ శక్తిని జాగృతీకరణము చేస్తుంది. శక్తిపాత్ సంప్రదాయము యొక్క గురువులు ఈ శక్తిని కర్మలను కాల్చడానికి మరియు విద్యార్థులను మోక్షాన్ని వెంబడించటానికి ప్రసారం చేయగలరు.

## దైవప్రార్ధన

తొలి ఏకాదశి, గురుపూర్ణిమ శుభాకాంక్షలు

### విష్ణు స్తోత్రం

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం

విశ్వాధారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం |

లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం

వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం ||

## శిష్టకరణాల ప్రాచీన వివాహ విధి

మన శిష్టకరణాల వివాహము పూర్వము ఆరున్నొక్క రోజులు (శుభకార్యములలో 7 పదమును ఉపయోగించరు) చేసేవారు. దీనిని మన శిష్టకరణాల భాషలో సాత్ మంగల్ అని సత్తో మంగలో అని అంటారు. ఇపుడు అన్ని రోజులు చేసే తంతు మొత్తమును 3 రోజులలో మనము పూర్తి చేసుకుంటున్నాము. కొన్ని సాంప్రదాయములు మానివేసాము కూడా. అయితే నేటి తరానికి పూర్వపు మన శిష్టకరణాల వివాహ పద్ధతి తెలియజేయడం ఎంతో అవసరమని భావించి వాటిని తెలియజేయడంకోసం నా వంతు కృషి చేసి సేకరించి వివరించుచున్నాను.

వివాహ విధిలో ప్రధానమైనది పసుపు ముహూర్తం. దీనిని గోధుమరాయ అని కూడా అంటారు. దీనిని మన కరణాలు భాషలో జైబిరి రోగడా అని అనేవారు. ఇది పెళ్లి పనులను ప్రారంభించే ముహూర్తం.

వివాహ వీధిలోని ఆరున్నొక్క దినముల పద్ధతిలో.

మొదటి రోజు. పెండ్లి కుమారుడు లేదా పెండ్లి కుమార్తె ని తయారు చేసి పందిరిరాట వేయడం. దీనిని కరణలభాషలో భోయి శాలారోపణ అని అంటారు. నేరేడు, మామిడి, పాల, కొమ్మలని తెచ్చి ఒక కొత్తవెదురు మరియు వడిస కర్ర ని తెచ్చి వాటిని ఇంటికి ఈశాన్యంలో 1 1\2 అడుగుల గొయ్యి తవ్వి ఆ గోతిలో మంచి ముత్యం, పగడం, వంటివి వేసి నవధాన్యాలు వేసి ఆ గోతిలో వెదురు, వడిస కర్రలకు మామిడి, నేరేడు, పాల కొమ్మలు కట్టి, కొత్త గుడ్డకు పసుపు రాసి అందులో రాగి పైసా, అక్షతలు వేసి కట్టి దానిని ప్రతిష్ట చేస్తారు. ఈ కార్యక్రమం ప్రస్తుత కాలంలో కూడా సంప్రదాయం ప్రకారం జరుగుతుంది. ఈ పందిరిరాట కు దారమును పైకి క్రింద కి కడతారు. దీనిద్వారా మన పితృదేవతలు ను వివాహమునకు ఆహ్వానించుట జరుగుతుంది. పందిరి మీద పెళ్లి అయిన 16 రోజులవరకు పితృదేవతలు ఉంటారని అంటారు. అందుకే పీని మీద 16 రోజులవరకు రెండు పూటలా దీపం వెలిగించి, ఆరాధన జరుగుతుంది. పందిరిరాట అయిన తర్వాత పుట్టమన్ను తెచ్చి పీని వెయ్యడం జరుగుతుంది. దీనిని బెద్దిపొడియా అంటారు. తర్వాత గ్రామదేవత లను పూజించడం, తో మొదటి రోజు కార్యక్రమం ముగుస్తుంది.

రెండవ రోజు. ఈరోజు న లగ్నము జరుగుతుంది. పెళ్లికుమారుడుని నూతన వస్త్రములు, గంధం, కుంకుమ అలంకరించి మండపమునకు లేదా పెళ్లి పందిరి లోకి తీసుకు వస్తారు. దిక్పాలకులను పూజిస్తారు. దీనినే కుంభపూజ లేదా కలశ ప్రతిష్ట అంటారు. తరువాత వధూవరులను కూర్చో బెట్టి మంగలి చేత కాళ్ల గోర్లు తీయించడం, 3 కత్తెరలు వేయించడం జరుగుతుంది. తరువాత మంగళ స్నానం చేయిస్తారు. తరువాత గోధుమరాయ నాడు పుణ్యస్త్రీలు దంచిన పసుపు ను తడిపి పసుపుబొత్తులు తయారుచేసి ఆరబెడతారు. తరువాత పితృదేవతలు ను పూజించి నాందీ శ్రార్ధం చేస్తారు. తరువాత ఉపనయనం తో ఉదయం పూట కార్యక్రమము ముగుస్తుంది. సాయంత్రం పూట చెరువుకు వెళ్లి కప్పనీళ్లు తేవడం (పాత రోజుల్లో కప్పని పట్టి తెచ్చేవారు) చేస్తారు. దీనినే బెంగోపానీ అంటారు. ఈ నీటిని మండపం మీద గల కళశాల్లో నింపుతారు. పెళ్లి కూతురు ను పెండ్లి కుమారుని తరపు వారు వరింపు చేయడం, తరువాత గౌరీ దేవిని పూజించి మండపం మీదకు తీసుకు వస్తారు. తదుపరి కన్యాదానము, జీలకఱ్ఱ బెల్లం, మాంగళ్య ధారణ, బ్రహ్మముడి, అరుంధతి మొదలగు పుణ్యస్త్రీ పూజ, లాజ్య హోమము లేదా పేలాలు హోమము జరుగుతుంది. భార్యాభర్తలు ఇరువురు చేత గవ్వలాడించి, ఇంటిలో అడుగుపెట్టి గృహదేవతారాధన జరిపి గవ్వలాడిస్తారు. దీనితో ప్రధాన కార్యక్రమం అయిన లగ్నము పూర్తి అవుతుంది.

మూడవ రోజు. ఉదయము పెళ్లి పీని జేగురు తో అలికి, 4 గీతలు గల ముగ్గులు వేస్తారు. తర్వాత వధూవరుల చేత గవ్వలు ఆడించి, ఉంగరాలు ఆడించి, మంగళ హారతులు ఇస్తారు.

నాల్గవ రోజు. ఈరోజున వధువు చేత పాయసం వంటి తీపి పదార్థాలు వండిస్తారు. దీనినే కిరిఘొంటన అని అంటారు. ఈపదార్థాలను పితృదేవతలకు మరియు గృహదేవతలకు నివేదిస్తారు. తరువాత పీనిమీద 5 రంగులతో ముగ్గువేస్తారు. దీనిని కోతీ అంటారు. ఈ ముగ్గు మీద సన్ని గొడ్డ వేసి



వధూవరుల ను మకుటములు మరియు వివాహ వస్త్రములు తో తెచ్చి కొట్టబట్టలు, ఇక్కిలి పేర్లు అలంకరించి పురోహితులు పెద్దలు అందరూ ఆశీర్వదిస్తారు. తరువాత హోమము జరిపి హోమము ద్వారా ఉడికిన పాయసమును వధూవరుల కు తినిపిస్తారు. దీనిని చరుపాకము అని అంటారు.

ఐదవ రోజు. మండపం మీద ఉన్న కళాశాలను పూజించి, పెద్దలందరూ ఆశీర్వదించి, వధూవరుల చేత వసంతం ఆడిస్తారు.

ఆరవ రోజు. పీని ని అలికి 5 రంగులతో 4 వరుసలు ముగ్గులు పెడతారు. దీనినే బెడిపొడియా అంటారు. వధూవరుల చేత గవ్వలు ఆడిస్తారు.

ఏడవ రోజు. వధూవరుల కంకణములను ఉద్వాసన చెప్పి విప్పుతారు. తరువాత బావమరుదులు, మేనత్తలు వధూవరులను ఆటపట్టించడం. గుద్దులు గుద్దడం వంటివి చేస్తారు. దీనిని మొండా బిద్దా అని అంటారు. ఆనాటి సాయంత్రం పెండ్లి కుమారుడు తల్లి ఋణమును తీర్చుకోనుటకు వడిబాలు పోయడం జరిగాక అలుక శిలా కు వెళతారు...

*ఉత్కళ విప్రవంశ ప్రదీపిక.*

*సేకరణ - బేహారా రాజేష్ కుమార్*

# ఐక్యవేదిక విశేషాలు

## కార్యకలాపాల వార్తలు

జూలై నెలలో ఐక్యవేదిక కార్యకలాపాలకు సంబంధించి ముఖ్యంగా రెండు విషయాలను ఉన్నాయ్.

మొదటిది, జూలై 4 న ఐక్యవేదిక ప్లాట్ఫారమ్ యొక్క 1 సంవత్సరం పూర్తయింది. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించాము. 2 భాగాలుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొదట 'ఎలోక్యూషన్' మరియు 'స్పెల్లింగ్ బీ' పోటీలలో చిన్నారులు, యువకుల ఉత్సాహభరితంగా పాల్గొనడం చూశాము. దీని తరువాత భారతదేశం నలుమూలల నుండి శిష్టకరణాలు హాజరైన సాధారణ సమావేశం జరిగింది.

రెండవది, మన వెబ్ సైట్ లో మన సమాజ సభ్యుల క్రియాకలాపాలు పెరిగాయి. మన రిజిస్టర్డ్ సభ్యుల సంఖ్యా 25 కు పెరిగింది, అతిథుల అంచనా వందలలో ఉంది. వెబ్ సైట్ యొక్క ప్రజాదరణకు కీలక కారకాలు "జాబ్ పోస్టింగ్ లు" మరియు "అవర్ యూట్యూబర్స్" విభాగాలను జోడించడం.

ప్రతి వారం జరిగే శనివారం సమావేశాలు "స్టార్ట్-అప్ వ్యవస్థాపకుడు" మరియు "ఐక్యవేదికను బలోపేతం చేయడానికి ఆలోచనలను పంచుకోవడం" వంటి ఎజెండా అంశాలతో నిర్వహించబడ్డాయి.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్ గఢ్, జార్ఖండ్, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడుకు చెందిన సభ్యులు ఐక్యవేదిక వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నారు.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

facebook
https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

YouTube
https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## ఐక్యవేదిక / లేఖ జట్టు



**నరేష్ దశిమంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య కరస్పాండెంట్
వివాహ వేదిక - ప్రాథమిక ప్రతినిధి
96405 67625



**బాల గంగాధర్ మంత్రి**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ప. బెంగాల్ కరస్పాండెంట్
90467 86101



**అనంత ప్రసాద్ డొంకాడ**
లేఖ - ఉప సంపాదకులు
99634 36716
globalsistakaranam@rediffmail.com



**నరసింహారావు మంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య కరస్పాండెంట్
నైపుణ్యాలు/వ్యవస్థాపకత్వం - ప్రాథమిక ప్రతినిధి
87127 15448



**మహేశ్వర్ నాగుమంత్రి**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ఛత్తీస్ గఢ్ కరస్పాండెంట్
98930 31580



**డబ్బీరు చంద్రమౌళి పట్నాయక్**
లేఖ - ఉప సంపాదకులు
70139 42649
chandramouli2778@gmail.com



**రవి కరకవలస**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - సహ సంపాదకులు
సభ్యుల డేటా - ప్రాథమిక ప్రతినిధి
96522 33372, GE.Kravi@gmail.com



**శ్రీనివాస లుంబూరు**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ఛత్తీస్ గఢ్ కరస్పాండెంట్
78694 79400



**అవిలాల శ్రీధర్**
లేఖ - ఉప సంపాదకులు & ఆంధ్ర ప్రదేశ్ కరస్పాండెంట్
70757 35811



**సురేష్ డబ్బీరు**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
ఆన్ లైన్ సమావేశాలు - ముఖ్య సమన్వయకర్త
96749 74097, d.suresh.k@gmail.com



**సత్యనారాయణ మూర్తి పి.**
లేఖ - ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ కరస్పాండెంట్
95058 13468



**సదాశివుని లక్ష్మణ రావు**
లేఖ - గౌరవ సంపాదకులు
92477 83307



**చంద్రబాబు జేవీ**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య సంపాదకులు
80748 00939,
jvcbabu@gmail.com



**భరత్ వికాస్**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
సోషల్ మీడియా/వెబ్ సైట్ - కంటెంట్ సమన్వయకర్త
82976 71717



**వందన ఆదివిష్ణు**
లేఖ - సహ సంపాదకులు
80560 18566



**నరహరినాథ్ శేఖరమంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ప్రచురణ కర్త
వెబ్ సైట్/సోషల్ మీడియా - ప్రాథమిక ప్రతినిధి
98814 03533, naraharinath@hotmail.com



**అంపాలం రాజేష్ కుమార్**
సోషల్ మీడియా/వెబ్ సైట్ - కంటెంట్ సమన్వయకర్త
95058 13468

# లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరువున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.

# ఐక్యవేదిక వార్షికోత్సవ కార్యక్రమం

## ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణ సంఘం వారి సందేశం

శిష్టకరణ ఐక్యవేదిక ప్రారంభించి ఒక సంవత్సరం అయిన సందర్భంగా ఐక్యవేదిక బృందసభ్యులకు హృదయపూర్వక అభినందనలు.

శిష్టకరణం ఐక్యవేదిక ప్రారంభం నుండీ దేశవిదేశాలలోని శిష్టకరణాలకు ఒక వేదికగా ఉండాలనే ఉద్దేశంతో నిరంతరంగా శ్రమిస్తూ వారంవారం ఆన్ లైన్ మీటింగు లు జరుపుతూ కార్యక్రమాలను సమీక్షిస్తూ ఒక ప్రణాళికప్రకారం ముందుకెళుతున్నారు.

వారి కార్యక్రమాలలో ముఖ్యమైనది "శిష్టకరణలేఖ" మాసపత్రిక తెలుగు ఇంగ్లీషు భాషల్లో ప్రతినెలా డిజిటల్ పిడియఫ్ రూపంలో ప్రచురించడం. గత 8 నెలలుగా నిరాటంకంగా దిగ్విజయంగాసాగుతున్నందుకు అభినందనలు. ఈ పత్రిక పెద్దల మన్ననలను అందుకుంటున్నది.

అలాగే వీరి కార్యక్రమాలలో మరొక ముఖ్యమైనది. వెబ్ సైట్ ప్రారంభం. ఈ వెబ్ సైటు సర్వాంగసుందరంగా డిజైన్ చేయబడి శిష్టకరణాలకు ఆసక్తికలిగించే ఎన్నో విషయాలను పొందుపరుస్తున్నారు.

అలాగే శిష్టకరణలేఖ మరియు వెబ్ సైటులో కూడా వివాహపరిచయవేదిక వివరాలను కూడా ప్రచురిస్తూ అందరికి ఉపయోగకరంగా ఉండేటట్లుచూస్తున్నారు.

ఇవన్నీ చేయడానికి వారి విలువైన వనరులు మరియు సమయం వెచ్చించి పాటుపడుతున్నందుకు బృందం సభ్యులందరికీ మా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాము.

వీరు చేపడుతున్న మరియు చేపట్టబోయే కార్యక్రమాలన్నీ జయప్రదమవాలని, వీరి బృందానికి, శిష్టకరణ సమాజానికి మేలు చేకూరాలని కోరుకుంటున్నాము

*పోలుమహంతి ఉమామహేశ్వరరావు*
*అధ్యక్షులు*
*ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం*
*మరియు కార్యవర్గసభ్యులు*


## ఒక చిరస్మరణీయ కార్యక్రమం




జూలై 4, 2021 న - వారి మొదటి సమావేశం జరిగిన సరిగ్గా ఒక సంవత్సరం తరువాత - ఐక్యవేదిక బృందం ఒక మంచి వార్షికోత్సవ కార్యక్రమాన్ని జి-మీట్ ద్వారా నిర్వహించింది.

2 వేర్వేరు సెషన్లుగా నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో, మొదట ఎలోక్యూషన్ మరియు స్పెల్లింగ్ బీలో యువకుల కోసం పోటీలు జరిగాయి. భావి తరం శిష్టకరణాలు - 6 వ తరగతి నుండి డిగ్రీ వరకు - మంచి సంఖ్యలో పాల్గొన్నారు. కొందరు సభ్యుల ప్రాయోజితంతో, విజేతలకు పుస్తకాలను పంపడం జరిగింది.

2వ సెషన్ అన్ని ప్రాంతాల నుండి శిష్టకరణాల హాజరుతో, గడచిన సంవత్సరపు కార్యకలాపాల స్మృతులు గుర్తు చేసుకుంటూ జరిగింది.




### బహుమతుల ప్రాయోజితులు (అమెజాన్ నుండి ప్రేరణాత్మక పుస్తకాలు)



శ్రీ వై. నగేష్ కుమార్ — వక్తృత్వం సబ్ జూనియర్లు (మొదటి, రెండవ బహుమతులు)

*(దివంగత వై.సీతారామరావుగారి జ్ఞాపకార్థం, మాజీ అధ్యక్షులు, ఎపిఎస్ కెఎ)*



శ్రీ డొంకాడ అనంత ప్రసాద్ — వక్తృత్వం జూనియర్లు (మొదటి, రెండవ బహుమతులు)
స్పెల్ బీ సీనియర్లు (రెండు రెండవ బహుమతులు)



శ్రీ రవి కరకవలస — వక్తృత్వం సీనియర్లు (రెండు రెండవ బహుమతులు)



శ్రీ జె.వి. చంద్ర బాబు — స్పెల్ బీ సీనియర్లు (రెండు మొదటి బహుమతులు)
స్పెల్ బీ జూనియర్లు (మొదటి, రెండవ బహుమతులు)

## పోటీ విజేతలు

| పోటీ | మొదటి స్థానం | రెండవ స్థానం |
|---|---|---|
| వక్తృత్వం - సీనియర్లు | రిషబ్ మంత్రి | నిషాంత్ |
| వక్తృత్వం - జూనియర్లు | తన్వి తట్టికోట | అంశుల్ జన్నుమహంతి |
| వక్తృత్వం - సబ్ జూనియర్లు | దేవాన్షి కరకవలస | సుజీవ్ రాయగడ |

| పోటీ | మొదటి స్థానం | రెండవ స్థానం |
|---|---|---|
| స్పెల్ బీ - జూనియర్స్ | సుప్రజ బలివాడ | సుజీవ్ రాయగడ |
| స్పెల్ బీ - సీనియర్లు | అంశుల్ జన్నుమహంతి<br>రమిత మంత్రి | ప్రవీణ్య దవ్వూరు<br>కుందన పట్నాయక్ |















అందుకున్న బహుమతులతో కొందరు విజేతలు - ఎడమ నుండి కుడికి: దేవాన్షి, నిషాంత్, రమిత, రిషబ్, సుజీవ్ మరియు అంశుల్